బుధవారం 22, జనవరి 2025

https://www.telugudesam.org



చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






తలసేమియాపై అవగాహనకు మ్యూజికల్ నైట్ 8

# ఏపీలో అవకాశాలు అందుకోండి

## రంగం ఏదైనా.. భారతీయులదే విజయం: చంద్రబాబు



వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



2

*ఏ రంగంలోనైనా భారతీయుల విజయ విహారం ఖాయం. భారతీయుల రక్తంలోనే వ్యాపార లక్షణాలు ఉన్నాయి. ప్రపంచ దేశాలకు భారతీయులు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు. ఇక్కడ ఇంతమంది ఇండియన్స్‌ని చూస్తుంటే నాలో నమ్మకం పెరిగింది. భవిష్యత్‌లో నా కలలు నిజమవుతాయనే విశ్వాసం రెట్టింపైంది. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందింది. భారత్‌లో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంలో నేను చేసిన కృషి సంతృప్తికరం. 25 ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవల్ని తెచ్చారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణలను వినియోగించి రెండోతరం సంస్కరణలను నేను తెచ్చాను. 1999లో తొలిసారిగా విద్యుత్ సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఆ సంస్కరణలు తీసుకువచ్చినందుకు నేను నష్టపోయా, ఎన్నికల్లో ఓడిపోయా. కానీ, ఇప్పుడు ఆ విధానాలే ప్రజలకు అనుకూలంగా మారిపోయాయి. అత్యుత్తమ ఫలితాలిస్తున్నాయి.*

**-నారా చంద్రబాబు నాయుడు**

*(దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా సీఐఐ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ సదస్సులో)*

## అమరావతిలో సీఐఐ కేంద్రం

*అమరావతి: దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఐఐ కేంద్రం ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. టాటా సంస్థతో కలిసి అమరావతిలో సీఐఐ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన లక్ష్యంగా సీఐఐ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. శిక్షణ, సలహా సేవలతో పరిశ్రమల్లో పోటీతత్వం నెలకొల్పుతామన్నారు. భారత్ 2047 విజన్ మేరకు ముందుకు సాగుతామన్నారు.*



2

ఆశావాహంగా సీఎం దావోస్ పర్యటన

## మార్స్క్, ఎల్జీ కెమ్, సిస్కో, కార్ల్స్‌బెర్గ్

**రెండోరోజూ విరామం లేకుండా సీఎం**
**దిగ్గజ కంపెనీల సీఈవోలతోనూ భేటీలు**
**ఆసక్తి చూపిన సముద్ర రవాణా దిగ్గజ సంస్థ**
**రాష్ట్రంలో అవకాశాలు పరిశీలించాలన్న చంద్రబాబు**



కాగ్నిజెంట్ సీఇవో ఎస్ రవికుమార్‌తో సీఎం చంద్రబాబు

### దిగ్గజ సంస్థలతో నిర్విరామంగా చర్చలు..

# దావోస్‌లో లోకేష్ దూకుడు!

దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల వేటలో దూసుకెళుతున్నారు. వణికించే మైనస్ డిగ్రీల చలిలో క్షణం కూడా తీరిక లేకుండా ప్రఖ్యాత కంపెనీల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, సీఈఓలతో భేటీ అవుతూ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను విడమర్చి చెబుతున్నారు. రాష్ట్రంలో ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందని, అపారమైన మానవ వనరులు ఉన్నాయని మంత్రి లోకేష్ వివరించిన తీరు దిగ్గజ కంపెనీల అధినేతలను, అత్యున్నత స్థాయి అధికారులను ఎంతగానో అకట్టుకుంటోంది. దీంతో వారంతా రాష్ట్రంలో పెట్టుబడులపై కంపెనీ బోర్డుల్లో చర్చించి త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామంటూ భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలో భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టాలని, ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు ఏర్పాటు చేయాలని మిట్టల్ గ్రూప్ చైర్మన్ లక్ష్మీమిట్టల్‌ను మంత్రి లోకేష్ కోరారు. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని మాస్టర్ కార్డ్ ఫౌండర్ ప్రెసిడెంట్ రాజమన్నార్‌కు విజ్ఞప్తి



చేశారు. ఏపీలో సిస్కో జీసీసీ సెంటర్ ఏర్పాటు చేయాలని దిగ్గజ ఐటీ సేవల సంస్థ సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్ కటౌదాస్‌ను కోరారు. ఏపీలో వాహన తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని జడ్ఎఫ్ ఫాక్స్‌కాన్ సీఈఓ ఐకీ డోర్ఫ్‌కు విజ్ఞప్తి చేశారు. ఏపీలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రపంచంలోనే పొగాకు ఉత్పత్తుల్లో అగ్రగామి సంస్థ ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా గోంట్కోవికోవాను కోరారు. అదే విధంగా ఏపీలో ఫుడ్ ఇన్నొవేషన్ సెంటర్ ఏర్పాటుకు సహకరించండి ప్రఖ్యాత కార్గిల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ వెబ్‌స్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఏపీలో లాజిస్టిక్ బిజినెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డీహెచ్‌ఎల్ సీఈఓ పాబ్లో సియానోను, ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈవై ఇండియా సీఈఓ రాజీవ్ మెమానిని, ఏపీలో ఇన్‌ల్యాండ్ వాటర్ సేవలను ప్రారంభించాలని ఉబెర్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ మధుకానన్‌ను, అమరావతి అభివృద్ధిలో డిజిటల్ సాంకేతిక సేవలు అందించాలని ఫ్రాన్స్‌కు చెందిన దసాల్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లోరెన్స్‌ను మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయతలపెట్టిన రక్షణ పరికరాల పరిశ్రమ పనులను వేగవంతం చేయాలని భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ కళ్యాణికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తులపై వారంతా సానుకూలంగా స్పందించటం విశేషం.

(లోపలి పేజీల్లో...)



ఉష్ణోగ్రతల అదుపునకు
**పరిష్కారం క్లీన్ ఎనర్జీ** 4

దైనందిన సమస్యల పరిష్కారానికి
**ఏఐ దోహదం..!** 3

చైతన్యరథం




- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ విధానం
- గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఫ్యూయల్ రంగంలో అగ్రగామిని చేస్తాం
- ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలను అందిపుచ్చుకోండి
- పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
- దావోస్ సీఐఐ సెషన్‌లో ఏపీ సీఎం ప్రసంగం

# రంగం ఏదైనా.. భారతీయులదే విజయం

## వంద దేశాల్లో తెలుగు ప్రజల సేవలు - గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా ఉంది

దావోస్ (చైతన్య రథం): వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి... గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయల్లో ఉందని..., ప్రపంచంలో అందరికీ అత్యంత ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యూనిటీగా భారతీయులు గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) రెండో రోజున భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ముఖ్యమంత్రి ప్రసంగించారు. 100కు పైగా దేశాల్లో తెలుగువారు ఉన్నారని, తక్కువ సమయంలోనే ఇంతలా తెలుగువారు విశ్వవ్యాప్తం అవుతారని ఎవరూ ఊహించలేదన్నారు. మానవ వనరుల లభ్యత ఏపీకి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దోహదపడుతున్నారని, తమ ప్రతిభతో రాణిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

### సరైన సమయంలో సరైన ప్రధాని

"25 ఏళ్ల క్రితం బిల్‌గేట్స్ ఇంటర్నెట్ ప్రవేశపెట్టారు. 1991లో భారత ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ రెండింటినీ అవకాశంగా తీసుకుని మేము రెండవ దశ సంస్కరణలు తీసుకొచ్చాం. ఫలితాలు వచ్చాయి. సరైన సమయమంలో దేశానికి సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. మూడవసారి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. చాలా దేశాల్లో రాజకీయ సందిగ్ధత ఉంది. కానీ భారతదేశంలో అది లేదు. పరిపాలనలో ఒక స్పష్టతతో వెళ్తున్నారు" అని చంద్రబాబు అన్నారు.

### నాటి సంస్కరణల ఫలితమే నేటి హైదరాబాద్

నాడు తాను తెచ్చిన సంస్కరణలతో రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ రూపొందించడంలో ట్రాక్ రికార్డ్ ఉందని, హైదరాబాద్ కూడా ఒక గ్రూప్ ఆఫ్ కాన్సెప్ట్ నగరం అయ్యిందన్నారు. దేశంలో నివాసయోగ్యానికి హైదరాబాద్ అత్యంత అనువైన ప్రాంతంగా తీర్చిదిద్దామని అన్నారు. ఫార్మా, ఐటీ, ఫైనాన్స్, క్రీడలు, ఆసుపత్రులు ఇలా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించిందన్నారు.

### వచ్చేది భారత యుగం

జీడీపీ వృద్ధి రేటులో భారతదేశం అగ్రగామిగా ఉందని, ఇదే స్థాయిలో వృద్ధి నమోదు చేస్తామనే నమ్మకం ఉందన్నారు. 2028 నుంచి భారతయుగం ప్రారంభమవుతుందని చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలో సూపర్ పవర్‌గా చేసేందుకే 'వికసిత్ భారత్ 2047' ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారని, సుస్థిర ప్రభుత్వంతో కూడిన 'దార్శనికత కలిగిన నాయకుడు' మోదీ' అని చంద్రబాబు ప్రశంసించారు. సంపద సృష్టిలో భారతీయులు అగ్రగామిగా ఎదగడం ద్వారా 2047నాటికి భారత్ తొలి రెండు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### స్వర్ణాంధ్ర -2047 విజన్

స్వర్ణాంధ్ర -2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. కాస్ట్ ఆప్టిమైజేషన్, పర్యావరణ సమతుల్యతపై దృష్టిపెట్టి గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్, ఫ్యూయల్ మార్కెట్‌లలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా చేస్తున్నామని, కాకినాడ వంటి పటిష్టమైన ఓడరేవుల ద్వారా ప్రపంచానికి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర -2047 విజన్ రూపకల్పనలో టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ మార్గనిర్దేశాన్ని మరిచిపోలేమన్నారు.

### అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్

భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలోని గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (జీఎల్‌సీ) దోహదపడుతుందన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండీ బిజినెస్ స్కూల్, జీఎల్‌సీ మధ్య అవగాహన కలిగిందన్నారు. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, దైనందిన జీవితాన్ని మెరుగుపరచడానికి ఏఐ, రియల్ టైమ్ డేటా వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాల్సిన అవసరాన్ని చంద్రబాబు వివరించారు. భారతదేశం అందించిన సేంద్రియ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరంగా చంద్రబాబు పేర్కొన్నారు. పీ4 మోడల్ ద్వారా ప్రభుత్వ-ప్రైవేటు-పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలోనూ తీసుకువచ్చామని చెప్పారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్-టెక్ ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామని చెప్పారు.

### గ్రీన్ ఎనర్జీ- గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ

రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదాహరణగా తెలిపారు. 1999లో రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో సాహసోపేతమైన విద్యుత్ సంస్కరణలను ప్రవేశపెట్టి విజయం సాధించానని గుర్తు చేశారు. నాడు దేశం తీవ్రమైన విద్యుత్ కొరతను ఎదుర్కొంది. పరిశ్రమలు మూసివేయవలసి వచ్చిందని.. కొన్ని సవాళ్లు- భయాలు ఉన్నప్పటికీ క్లిష్టమైన సంస్కరణలను చేపట్టానని... ఆనాటి సంస్కరణల వల్ల తన రాజకీయంగా నష్టం కలిగించిందని, అయితే ఆ నిర్ణయాలతో ఇప్పుడు ప్రయోజనాలు పొందుతున్నామనే సంతృప్తి ఉందన్నారు. అలాగే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని, ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని అన్నారు.

### మిషన్ మోడ్‌లో క్లీన్ ఎనర్జీ పాలసీ అమలు

సుస్థిర లక్ష్యాలను సాధించేందుకు మిషన్-మోడ్ విధానంతో ఆంధ్రప్రదేశ్‌ను క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా సీఎం చెప్పారు. 2030నాటికి 500 ఎండబ్ల్యు పునరుత్పాదక విద్యుత్‌ను, 500 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటి) గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులను ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతంగా చెప్పారు.

### ఏపీలో భారీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు

భారతదేశ పునరుత్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ఇటీవల ప్రధానమంత్రి విశాఖపట్నంలో శంకుస్థాపన చేశారని సీఎం చెప్పారు. అదనంగా, బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ.65 వేల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెడుతోందని అన్నారు.

### ప్రజల చెంతకు సాంకేతిక పురోగతులు

ప్రజల్నే విద్యుత్ ఉత్పత్తిదారులుగా చేసేలా రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ఏర్పాటును, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి నెట్ జీరో లక్ష్యంగా ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ)ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డ్రోన్ సాంకేతికతను వ్యవసాయరంగ అభివృద్ధికి వినియోగిస్తున్నామని అన్నారు.

### పారిశ్రామికవేత్తలకు మద్దతు

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామికవేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు -అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తన ప్రసంగంలో 1995 నుంచి నేటి దాకా సీఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. అలాగే పేదరికం, సమాజంలో అసమానతలను రూపుమాపడానికి కార్పొరేట్ సంస్థలు, అధిపతులు ముందుకొచ్చి బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఆశావాహంగా సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన



- విరామం లేకుండా రెండో రోజూ సమావేశాలు
- ఆసక్తి చూపిన సముద్ర రవాణా దిగ్గజ సంస్థ మార్స్క్
- ఎల్జీ కెమ్, సిస్కో, కార్ల్స్‌బెర్గ్ సీఈవోలతోనూ భేటీ
- రాష్ట్రంలో అవకాశాలు పరిశీలించాలని సీఎం సూచన

దావోస్ (చైతన్య రథం): ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మార్స్క్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. 130 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ రవాణారంగంలో రారాజులావున్న మార్స్క్ రాష్ట్రానికి వస్తే సముద్ర రవాణాలో ఏపీ దేశంలోనే అగ్రగామి రాష్ట్రం అవుతుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సదస్సు రెండో రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్స్క్ కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో కీలక చర్చలు జరిపారు. వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం... ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటులేదని... విన్సెంట్ క్లర్క్‌కు ముఖ్యమంత్రి వివరించారు.

### మార్స్క్ రాష్ట్రానికి వస్తే ఎన్ని లాభాలో..

ప్రపంచవ్యాప్తంగా భారీ ఉత్పత్తులు, వాణిజ్య వస్తువులు సముద్ర మార్గం ద్వారా రవాణా చేయడంలో మార్స్క్‌కు తిరుగులేదు. మార్స్క్ ఏపీకి వస్తే వేలాదిమందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయి. రాష్ట్రంలోని ఓడరేవులు, ప్రధానంగా విశాఖపట్నం పోర్టు మరింత అభివృద్ధి చెందుతాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లకు రవాణా హబ్‌గా ఏపీ మారే అవకాశం ఉంటుంది. అటు ఎగుమతులు, దిగుమతుల రంగం బలపడుతుంది. ఏపీ ఒక గ్లోబల్ లాజిస్టిక్ హబ్‌గా ఎదగడమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేందుకు దోహదపడుతుంది.

### పెట్టుబడుల కోసం 'సిస్కో'కు ఆహ్వానం

ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీవంటి నెట్‌వర్కింగ్‌లో సాంకేతికతలను అందించడం, డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా వున్న సిస్కో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చుక్ రాబిన్స్ దగ్గర ముఖ్యమంత్రి తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటుకు యోచన చేయమని... రాష్ట్రంలో ప్రతిభకు లోటులేదని చెప్పారు. ఏపీలో నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు.

### ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవోతో భేటీ

రాష్ట్రానికి భారీఎత్తున పెట్టుబడులను తీసుకువచ్చేందుకు దావోస్ సదస్సులో ముఖ్యమంత్రి విరామం లేకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాలకు చెందిన కంపెనీల సీఈవోలు, అధిపతులతో చర్చలు జరుపుతున్నారు. ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎల్జీ కెమ్ దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ. 1.5 బిలియన్ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు యోచనలోవున్న ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ భేటీలో కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట- విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని సూచించారు. రాష్ట్రంలో తయారీకి అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు వేగంగా ప్లాంట్ ఏర్పాటయ్యేలా పూర్తి మద్దతిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.

### కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ సీఈవోతో చర్చలు

పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని అభ్యర్థించారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీసిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరివంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

### ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్టుపైనా చర్చ

అనకాపల్లిలో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్రాజెక్టుపై ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్. మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. ఈ బృహత్తర గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ ఇటీవలి కాలంలో రాష్ట్రానికి వచ్చిన అతిపెద్ద పెట్టుబడులలో ఒకటిగా నిలిచింది. అలాగే వెల్స్‌పన్ చైర్మన్ బీకే గోయింకాతో కూడా పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.




## దైనందిన ప్రజాజీవన సమస్యల పరిష్కారానికి

# ఏఐ దోహదం!



- 2030నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై 19.9 ట్రిలియన్ డాలర్ల ప్రభావం
- ఏపీలో మెరుగైన పౌరసేవల కోసం ఏఐ వినియోగం
- 2028 నాటికి భారత ఏఐ రంగంలో 28లక్షల ఉద్యోగావకాశాలు
- కృత్రిమమేధపై రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

దావోస్ (చైతన్యరథం): నేటి అధునాతన సాంకేతిక యుగంలో సులభతరమైన పాలనా విధానాల అమలు కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని వినియోగించేందుకు ప్రపంచదేశాలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దైనందిన ప్రజాజీవితంలో ఎదురయ్యే సమస్యలపై ఏఐఈ ఆధారిత పరిష్కారాలను అన్వేషించేందుకు "కృత్రిమ మేధ సద్వినియోగంతో తెలివైన, స్థిరమైన భవిష్యత్ నిర్మాణం (AI for Good - Shaping a Smarter, Sustainable Tomorrow)" అనే అంశంపై దావోస్ లోని బెల్వెడేర్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు.

ఈ సమావేశానికి సంధానకర్తగా ఎన్‌డీటీవీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ విష్ణు సోం వ్యవహరించగా, గూగుల్ క్లౌడ్ గ్లోబల్ రెవిన్యూ ప్రెసిడెంట్ మట్ రెన్నర్, బిల్ మిలిందా గేట్స్ డైరెక్టర్, ప్రోగ్రామ్ అడ్వకసీ అర్చనా వ్యాస్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సీనియర్ రిసెర్చ్ అసోసియేట్ డేనియల్ సస్ క్లైండ్ పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.... ఈ ఏడాది గ్లోబల్ ఏఐ మార్కెట్ 243 బిలియన్ డాలర్లకు చేరుకోనుందన్నారు. ఇది 2030 నాటికి ప్రతిఏటా 27.67 శాతం వృద్ధి సాధిస్తుందని అంచనా ఉందన్నారు.

### ఏఐ రంగంలో భారీఎత్తున పెట్టుబడులు

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యుఈఎఫ్) నివేదిక ప్రకారం జనరేటివ్ ఏఐ ప్రస్తుతం ప్రపంచ జీడీపీలో 7శాతం ప్రాతినిధ్యం కలిగి ఉంది. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ అంచనా ప్రకారం 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధ 19.9 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని చూపబోతోంది. వ్యాపార కార్యకలాపాలు, ఉత్పత్తులు, సేవలను మెరుగుపర్చడంలో ఏఐ వినియోగానికి భారీఎత్తున పెట్టుబడులు రానున్నాయి. జపాన్ లో ఏఐ వినియోగం ద్వారా విపత్తుల సమయంలో ప్రతిస్పందన సమయాన్ని 50 శాతం తగ్గించే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడంతో అంచనా కచ్చితత్వం 30శాతం మెరుగైంది. అమెరికాలో ఏఐ ఆధారిత మెరుగైన వాతావరణ అంచనా వ్యవస్థతో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఏఐ అప్లికేషన్లను వినియోగిస్తున్నారు. దక్షిణ కొరియా, సౌదీ అరేబియా వంటి అనేక దేశాలు పట్టణ ప్రణాళిక, రవాణా, ఎనర్జీ రంగాల్లో ఏఐ వినియోగంతోపాటు ఏఐ ఆధారిత నగరాలను నిర్మిస్తున్నాయి. సింగపూర్‌లో ట్రాఫిక్ రద్దీని అంచనా వేయడానికి, సులభతరమైన ట్రాఫిక్ పరిష్కారాల కోసం ఏఐ ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. దీనిద్వారా పీక్ అవర్ ఆలస్యాన్ని 20శాతం తగ్గించడమేగాక డ్రైవింగ్ వేగం 15శాతం మెరుగుపడిందని మంత్రి లోకేష్ వివరించారు.

### ఏఐ వినియోగంలో ఏపీ ముందంజ

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం సుపరిపాలన, సామాజికాభివృద్ధికి ఏఐ, డీప్ టెక్ వంటి అధునాతన సాంకేతికత వినియోగంలో ముందంజలో ఉంది. ఏపీ పాలనా వ్యవస్థలో ఏఐ వినియోగానికి మేం గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థల సహకారాన్ని తీసుకుంటున్నాం. దీనిద్వారా సులభతరమైన పౌరసేవల డెలివరీతోపాటు పాలనా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. గ్లోబల్ వైబ్రన్సీ ఇండెక్స్‌లో 4వ స్థానంలో ఉన్న భారతదేశ ఏఐ మార్కెట్ ఈ ఏడాది 27.86శాతం వృద్ధితో 8.3 బిలియన్ డాలర్లకు చేరుకోబోతోంది. భారత్‌లో బలమైన పరిశోధన, అభివృద్ధి, లీడర్ షిప్ ద్వారా శక్తివంతమైన ఏఐ పర్యావరణ వ్యవస్థ ఏర్పాటవుతోంది. భారత బడ్జెట్‌లో ఏఐ మిషన్ కోసం రూ.10,354 కోట్లు కేటాయించడం ఏఐలో అగ్రగామిగా ఎదిగేందుకు భారతదేశ నిబద్ధతను సూచిస్తోంది. సర్వీస్ నౌ, పియర్సన్ సంయుక్త అధ్యయనం ప్రకారం 2028 నాటికి భారతదేశంలో ఏఐ 2.73 మిలియన్ల కొత్త ఉద్యోగాలను సృష్టించగలదని అంచనా వేసింది. ఇటీవల భారత ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థల నేతృత్వంలో ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, స్థిరమైన నగరాల్లో మూడు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈలు) కేంద్రాలను ప్రకటించింది.

### ఏఐ పరిష్కారాల కోసం గూగుల్‌తో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏఐ సిటీని ఏర్పాటు చేయ్యాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. రిమోట్ సెన్సింగ్, ఏఐ సాంకేతికలను ఏకీకృతం చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో మెరుగైన ఉత్పాదకత కోసం కృషిచేస్తున్నాం. పబ్లిక్ హెల్త్ విభాగంలో ఏఐ వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్య సంరక్షణ, సర్వీస్ డెలివరీ మెరుగుదలకు చర్యలు చేపడుతున్నాం.

భవిష్యత్తులో డిజిటల్ మౌలిక సదుపాయాల ఏర్పాటు, ఏఐ ఆధారిత సాంకేతికతల అమలుకు ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోంది. హెల్త్ కేర్, సుస్థిరత వంటి కీలక రంగాల్లో ఏఐ వినియోగాన్ని వేగవంతం చేసేందుకు గత ఏడాది డిసెంబర్ లో ఏపీ ప్రభుత్వం గూగుల్ తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం, డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, స్థానిక స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించేందకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థల భాగస్వామ్యంతో వాస్తవ-ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఏఐ వినియోగం విస్తృతమైన ప్రభావాన్ని చూపుతుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## ఏపీలో లాజిస్టిక్ బిజినెస్ సెంటర్లు ఏర్పాటు చేయండి

**డీహెచ్‌ఎల్ సీఈఓ పాబ్లో సియానోకు మంత్రి లోకేష్ వినతి**

దావోస్ (చైతన్యరథం): ఏపీలో లాజిస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అంతర్జాతీయస్థాయి లాజిస్టిక్స్ సంస్థ డీహెచ్‌ఎల్ సీఈఓ పాబ్లో సియానోను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్‌లోని బెల్వేడేర్‌లో పాబ్లో సియానోతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారత్ కార్గో ట్రాఫిక్ లో 16.5శాతం వాటా కలిగి ఆంధ్రప్రదేశ్ 3వ అతిపెద్ద రాష్ట్రంగా ఉందని తెలిపారు. 35.77 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ తో విశాఖపట్నం పోర్టు దేశంలోనే అతిపెద్ద పోర్టుగా ఉందన్నారు. కీలకమైన గంగవరం, కాకినాడ, రవ్వ, కృష్ణపట్నం వంటి కీలక ఓడరేవులు, ఇండస్ట్రియల్ హబ్ లు, వేర్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజిలు కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో కనెక్టింగ్ మెర్క్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశీయ, అంతర్జాతీయ సరుకుల కోసం



ఆంధ్రప్రదేశ్ లో ఎయిర్ కార్గో (డీహెచ్‌ఎల్ ఏవియేషన్/ డీహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్)ను విస్తృతం చేసి, ఆంధ్రప్రదేశ్ నుండి ఉద్యానవన, ఇతర ఆహార ఉత్పత్తుల ఎగుమతి సౌకర్యాలను అభివృద్ధి చేయాలని కోరారు. ఏపీలో లాజిస్టిక్ కార్యకలాపాలను మెరుగుపర్చేందుకు బిజినెస్ సెంటర్ ఏర్పాటు చేయండి. ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్, డిజిటలైజేషన్ ద్వారా వచ్చిన మార్పులకు అనుగుణంగా నైపుణ్యంగల వర్క్ ఫోర్స్‌ను రూపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి స్కిల్ డెవలప్‌మెంట్, రిసోర్స్ సెంటర్ల ఏర్పాటులో భాగస్వామ్యం వహించాలని మంత్రి లోకేష్ కోరారు.

డీహెచ్‌ఎల్ సీఈఓ పాబ్లో సియానో మాట్లాడుతూ... రాబోయే ఐదేళ్లలో లాజిస్టిక్స్‌పై 250 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నామన్నారు. వచ్చే మూడేళ్లలో ఉపరితల మౌలిక సదుపాయాలకు సంబంధించి 10 మేజర్ మెట్రోపాలిటన్ హబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఉష్ణోగ్రతల అదుపునకు

# పరిష్కారం క్లీన్ ఎనర్జీ !

- భారత గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు
- 2030 నాటికి 18 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యంగా ఏపీ అడుగులు
- ఏపీలో ప్రపంచంలోనే అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు సిద్ధం
- వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్



దావోస్ (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న కర్బన ఉద్గారాలను తగ్గించి, వాతావరణంలో ఉష్ణోగ్రతలను అదుపు చేయడానికి క్లీన్ ఎనర్జీ ఒక్కటే ఏకైక పరిష్కార మార్గమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్‌లోని బెల్వెడేర్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా..పర్యావరణ పరిరక్షణ – వాతావరణ ఉద్యమ భవిష్యత్.. అనే అంశంపై స్వనీతి ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్వనీతి ఇనిషియేటివ్ సీఈఓ రిత్వికా భట్టాచార్య వ్యాఖ్యాతగా వ్యవహరించగా, జోర్డాన్ క్వీన్ డాక్టర్ రానియా అల్ అబ్దుల్లా, పోర్చుగల్ మాజీ ప్రధాని జోస్ మాన్యుల్ బరాసో, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ మార్గా గ్యుయల్ సోలెర్, సెడ్ ఫండ్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వికాస్ మెహతా, ఇండోనేషియా జాతీయాభివృద్ధి మంత్రి రచ్మట్ పంబుడి, ఇండికా ఎనర్జీ ప్రెసిడెంట్ డైరక్టర్ అర్సాద్ రజీద్, రెన్యు పవర్ జింక్ సీఈఓ వైశాలి నిగమ్ సిన్హా పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2023, ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదైందన్నారు. అ ఏడాది పూర్వ పారిశ్రామిక సగటు కంటే 1.45 సెంటీగ్రేడ్ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయన్నారు. గ్రీన్ హౌస్ వాయు సాంద్రతలు 2022లో గరిష్టస్థాయికి చేరాయి, ఆ తర్వాత కూడా అది కొనసాగుతూనే ఉంది. గత 65సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా సముద్రపు వేడి గరిష్టస్థాయికి చేరింది. 2022-23లో గ్లేసియర్ నష్టం రికార్డుస్థాయికి చేరింది. కేవలం స్విట్జర్లాండ్‌లోనే రెండేళ్లలో హిమనీనదుల పరిమాణం 10శాతం కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పరివర్తన కోసం 2030నాటికి పునరుత్పాదక శక్తి, వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి 4 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరమవుతాయి. 2050 నాటికి క్లీన్ హైడ్రోజన్ డిమాండ్ 125 – 585 ఎంటీపీఏ నడుమ ఉంటుంది. అప్పటికి పవర్ మార్కెట్ లో 50 నుంచి 65శాతంతో గ్రీన్ హైడ్రోజన్ పైచేయి సాధిస్తుంది. 2024లో గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ పరిమాణం 6.49 బిలియన్ డాలర్లను అధిగమించింది. 2032నాటికి ఇది సగటున 31శాతం పెరిగే అవకాశం ఉందని మంత్రి లోకేష్ వివరించారు.

### కార్బన్ తీవ్రతను 45శాతం తగ్గించేలా భారత్ చర్యలు

పారిస్ ఒప్పందంపై సంతకం చేసిన భారత్ కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. 2030 నాటికి కార్బన్ తీవ్రతను 45 శాతం తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తోంది. 2024 నవంబర్ నాటికి భారతదేశ నాన్ ఫాసిల్ ఇంధన సామర్థ్యం 205.52 గిగావాట్లకు చేరుకొని గత 8.5సంవత్సరాలతో పోలిస్తే 396 శాతం పెరిగింది. ఇది మొత్తం ఇంధన సామర్థ్యంలో 42శాతం కంటే అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సౌర శక్తిని ప్రోత్సహించడానికి భారతదేశం అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ) సహ-స్థాపన చేసింది. విద్యుత్ చట్టం 2003లోని నిబంధనలకు లోబడి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పంపిణీ ప్రాజెక్టుల కోసం ఆటోమేటిక్ విధానంలో నూరుశాతం ఎఫ్‌డిఐలను అనుమతిస్తోంది. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్.. ఉక్కు, సిమెంట్, రసాయనాలు వంటి క్లిష్టమైన రంగాలను లక్ష్యంగా చేసుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతిలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2030నాటికి ఈ రంగంలో 8 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి... 6లక్షలకు పైగా ఉద్యోగాలు సృష్టించే దిశగా అడుగులు వేస్తోంది. సోలార్ పార్కుల అభివృద్ధికి కూడా భారత ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా 12 రాష్ట్రాల్లో 500 మెగావాట్ల లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యంతో 500 సోలార్ పార్కులు మంజూరుచేసింది. సోలారైజింగ్ అగ్రికల్చర్, గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల కోసం పీఎం-కుసుమ్‌వంటి కార్యక్రమాల ద్వారా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, సౌరశక్తిని ప్రోత్సహిస్తోంది. సస్టైనబుల్ ఆల్టర్నేటివ్ టువర్డ్స్ అఫర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్ (ఎస్ఏటీఏటీ) లో భాగంగా కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు చొరవ చూపుతోంది. ఆటోమోటివ్ ఇంధనంగా సీబీజీని వినియోగించేలా మార్కెట్ లో అందుబాటులోకి తెస్తోందని మంత్రి లోకేష్ వివరించారు.

### ఏపీలో అతిపెద్ద రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు



డీకార్బనైజ్డ్ ఎకానమీకి బెంచ్‌మార్క్‌ని సెట్ చేస్తూ సస్టయినబుల్ ఎనర్జీలో ప్రపంచ అగ్రగామిగా అవతరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. శిలాజేతర ఇంధన వనరుల నుండి 25 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధనరంగంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది.

కర్నూలు జిల్లాలోని 1 గిగావాట్ అల్ట్రా మెగా సోలార్ పార్కు వంటి ప్రముఖ ప్రాజెక్టులతోపాటు కేంద్రప్రభుత్వం ఇటీవల 4 గిగావాట్ల సామర్థ్యం గల 4 సోలార్ పార్కులను ఏపీలో ప్రకటించింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బలమైన ఫ్రేమ్‌వర్క్ ద్వారా ప్రయత్నాలు చేస్తోంది. హరిత ఆర్థిక వ్యవస్థతో పాటు సమగ్రమైన, స్వచ్ఛమైన ఇంధన పర్యావరణ వ్యవస్థను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ప్రగతిశీల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ – 2024ను ప్రకటించారు. 160 గిగావాట్లకు పైగా పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించడం ఈ పాలసీ ప్రధాన లక్ష్యం.

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షలమందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సాధించాలన్నది మా లక్ష్యం. రాష్ట్రంలో 34 గిగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజ్ పవర్ (పీఎస్‌పీ) ప్రాజెక్ట్‌ల కోసం 29 ప్రాంతాలను గుర్తించాం. సోలార్, విండ్, సోలార్-విండ్ హైబ్రిడ్ ప్రాజెక్ట్‌ల కోసం 80వేల ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం సర్వే చేసింది. జలవిద్యుత్ రంగంలో శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యామ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 5230 మెగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ (ఐఆర్ఈఎస్‌పీ) కలిగి ఉంది. త్వరలో ఇది ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఒక్కొక్కటి 30 మెగావాట్ల సామర్థ్యంతో విశాఖపట్నం, కృష్ణపట్నంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లను ప్రతిపాదించాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన సామర్థ్య సూచిక (State Energy Efficiency Index -SEEI)-2023 దేశంలో 2వ స్థానంలో నిలచి అత్యుత్తమ పనితీరును కనబరిచింది. 2030నాటికి 18 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. సీఎం చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వంలో పునరుత్పాదక శక్తిలో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.





## భావనపాడులో పెట్రో కెమికల్ హబ్ ఏర్పాటుకు

# పెట్టుబడులు పెట్టండి

- ఏపీలో సోలార్ సెల్ తయారీ ప్లాంటు
- లక్ష్మీ మిట్టల్‌ను కోరిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్
- ఉక్కు దిగ్గజం లక్ష్మీమిట్టల్‌తో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భేటీ

దావోస్ (చైతన్యరథం): అన్ని విధాల అనుకూలతలు కలిగిన భావనపాడును పెట్రోకెమికల్ హబ్‌గా మార్చడానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా మిట్టల్ గ్రూప్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్‌లోని బెల్వేడార్ లో మిట్టల్ గ్రూప్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... పెట్రోకెమికల్స్ అన్వేషణకు భావనపాడు వ్యూహాత్మక ప్రాంతం అన్నారు. ప్రణాళికాబద్ధమైన 83.3 ఎంటీపీఏ సామర్థ్యం గల పోర్టు, వైజాగ్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ కొలువై ఉండటం, స్థిరమైన మౌలిక సదుపాయాలు, బలమైన ప్రభుత్వం మద్దతు పెట్రోకెమికల్ రంగంలో పెట్టుబడులకు అనుకూలతలుగా ఉంటాయని వివరించారు. భావనపాడు-మూలపేట ప్రాంతం తయారీ, ఆర్ అండ్ డీ, లాజిస్టిక్స్ సౌకర్యాలను నెలకొల్పడానికి, పెట్రోకెమికల్స్, గ్రీన్ ఎనర్జీలో నూతన ఆవిష్కరణలకు విస్తృతమైన అవకాశాలు కలిగి ఉందన్నారు.



హెచ్‌పీసీఎల్ - మిట్టల్ సంయుక్త భాగస్వామ్య సంస్థ హెచ్‌ఎంఈఎల్-హెచ్‌పీసీఎల్-మిట్టల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యాన రూ.3,500 కోట్లతో భారత్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్న 2 జీడబ్ల్యు సామర్థ్యం గల సోలార్ సెల్ తయారీ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీలో ఏర్పాటుచేసేందుకు ఏపీఈడీబీ అధికారులతో కలసి సైట్‌ను సందర్శించాలని సూచించారు. 2వేలమందికి ఉపాధి అవకాశాలు లభించే ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### సానుకూలంగా పరిశీలిస్తాం: లక్ష్మీ మిట్టల్

సందర్భంగా లక్ష్మీ మిట్టల్ మాట్లాడుతూ... ఆర్సెలర్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ జేవీ సంయుక్తంగా 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించామన్నారు. ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా పేరుతో జాయింట్ వెంచర్ అనకాపల్లి జిల్లా సమీపంలో 2 దశల్లో రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇందుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ గత ఏడాది నవంబర్ 26న జీవో విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చినందుకు లక్ష్మీమిట్టల్‌కు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. మిట్టల్ మాట్లాడుతూ.... గ్రీన్‌కో వారి హైడ్రో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌ను ఉపయోగించి 975 మెగావాట్ల సౌర, పవన విద్యుత్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఆర్సెలార్ మిట్టల్ భారతదేశంలోని గ్రీన్‌కో గ్రూప్‌తో భాగస్వామ్యం కలిగి ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టు.. అనకాపల్లి జిల్లాలో ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా కొత్తగా ఏర్పాటుచేసే స్టీల్ ప్లాంట్‌కు 250 మెగావాట్ల నిరంతరాయ పునరుత్పాదక విద్యుత్‌ను సరఫరా చేస్తుందని తెలిపారు. దీనివల్ల ప్రతిఏటా కార్బన్ ఉద్గారాలను 1.5 మిలియన్ టన్నులు తగ్గించే అవకాశం ఉంటుందని వివరించారు. సుస్థిరమైన, పునరుత్పాదక ఇంధన కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాధాన్యతను మరింతగా ముందుకు తీసుకువెళ్లేందుకు, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఏర్పాటు చేయనున్న 1 ఎంటీ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ కోసం ఏఎమ్ గ్రీన్ తన పెట్టుబడిని దృఢపరిచిందని మిట్టల్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. ఈ భేటీలో లక్ష్మీమిట్టల్ కుమారుడు ఆదిత్య మిట్టల్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఏపీ ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.



## ఫుడ్ ఇన్నొవేషన్ సెంటర్ ఏర్పాటుకు సహకరించండి!

**- కార్గిల్ వైస్ ప్రెసిడెంట్‌కు మంత్రి నారా లోకేష్ వినతి**

దావోస్ (చైతన్యరథం): ఏపీలో ఫుడ్ ఇన్నొవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆహార పదార్థాలు, యానిమల్ న్యూట్రిషన్, ప్రొటీన్, సాల్ట్ పారిశ్రామిక ఉత్పత్తులు, కమాడిటీస్ ట్రేడింగ్‌లో పేరెన్నికగన్న కార్గిల్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ వెబ్‌స్టర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్‌లోని బెల్వేడర్ లో డేవిడ్ వెబ్‌స్టర్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 8.5 మిలియన్ హెక్టార్ల వ్యవసాయభూమి కలిగి ఉందన్నారు. రాష్ట్రంలోని 5 అగ్రో క్లైమాటిక్ జోన్లలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, తృణధాన్యాలు, సన్ ఫ్లవర్, మామిడి, అరటి, నారింజ, నిమ్మ, పసుపు, కాఫీ, నల్లమిరియాలు వంటి పంటలను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ పంటలో దేశంలోనే అతి పెద్ద ఉత్పత్తిదారుగా, సన్ ఫ్లవర్‌లో 2వ ఉత్పత్తిదారుగా ఏపీ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 9 ఆపరేషనల్ ఫుడ్ పార్కులు, 14 ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు ఉన్నాయి. ఆక్వాకల్చర్ సాగు, గుడ్ల ఉత్పత్తిలో దేశంలో ఏపీ నెం.1గా ఉంది. 1054 కి.మీ.ల సువిశాల తీర ప్రాంతం, ఆరు ఆపరేషనల్ పోర్టులు మారిటైమ్ ట్రేడ్‌కు అనువుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో కార్గిల్ సంస్థ ఫీడ్, మిల్లింగ్ ప్లాంట్లను ఏర్పాటుచేయాలి. వ్యవసాయ వ్యాపారానికి మద్దతు ఇచ్చేందుకు ఫుడ్ ఇన్నొవేషన్ సెంటర్ ఏర్పాటుకు సహకారం అందించండి. పొడి ప్రాంతాల్లో బంగాళా దుంపల సాగుకు సంబంధించి వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి ఆర్ అండ్ డి కి సహకారం అందించండి. ఎడిబుల్ ఆయిల్ విభాగంలో స్థానిక ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారాల భాగస్వామ్యంతో పనిచేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి!

**- మాస్టర్ కార్డ్ ఫౌండర్ ప్రెసిడెంట్ రాజమన్నార్‌కు లోకేష్ వినతి**

దావోస్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఉన్న టాలెంట్ పూల్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ బిజినెస్ ఫౌండర్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌కు రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. దావోస్‌లోని బెల్వేడర్ లో రాజమన్నార్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు ద్వారా దక్షిణాదిలో మాస్టర్ కార్డ్ కార్యకలాపాలను విస్తరించే అవకాశం ఉందన్నారు. మాస్టర్ కార్డ్ కంపెనీ ప్రాధాన్యత అయిన ఫిన్‌టెక్‌కు అనుగుణంగా ఏపీలో ఐటి వర్క్‌ఫోర్స్‌ను తయారుచేయడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్ మాట్లాడుతూ.. మాస్టర్ కార్డ్ సంస్థ 2024లో పూణేలో అత్యాధునిక టెక్ హబ్‌ను ప్రారంభించిందని, అక్కడ 6వేల మంది సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని తెలిపారు. సురక్షితమైన ఆన్‌లైన్ లావాదేవీల కోసం బయోమెట్రిక్ ప్రామాణీకరణతో




సాంప్రదాయ వన్-టైమ్ పాస్‌వర్డ్‌లను భర్తీ చేస్తూ భారతదేశంలో పాస్‌కీ చెల్లింపు సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తమ కంపెనీకి ముంబై, హర్యానా, పూణే, వడోదరలో కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి రంగాల్లో భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కొత్త వినియోగదారులు చేర్చడంతోపాటు, 50 మిలియన్ వ్యాపారాలను డిజిటల్‌గా శక్తివంతం చేయడాన్ని మాస్టర్‌కార్డ్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. భారత్‌లో పెరుగుతున్న క్రెడిట్ అవకాశాలను ఉపయోగించుకొని, భాగస్వాములతో కలిసి సేవలను విస్తరించేందుకు మాస్టర్ కార్డ్ ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. తమ బోర్డు సభ్యులతో చర్చించి, ఏపీలో కార్యకలాపాల విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



### వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు

## అట్టహాసంగా ప్రారంభం

**- హాజరైన మంత్రి లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

దావోస్ (చైతన్యరథం): జ్యూరిచ్ కాలమానం ప్రకారం రాత్రి 8గంటల ప్రాంతంలో స్విట్జర్లాండ్‌లోని దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా హాజరైన పారిశ్రామికవేత్తలతో పెట్టుబడుల అవకాశాలు, పొటెన్షియల్ కొలాబరేషన్స్‌పై చర్చించేందుకు దావోస్ కాంగ్రెస్ సెంటర్ ప్లీనరీ హాలు లాబీలో ఏర్పాటుచేసిన నెట్ వర్కింగ్ డిన్నర్‌కు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టీజీ భరత్ హాజరయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలను ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివరించింది.

## ఆర్మీ జవాన్ కార్తీక్ వీరమరణంపై

## మంత్రి లోకేష్ సంతాపం

**- కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**



అమరావతి (చైతన్యరథం): జమ్మూకశ్మీర్‌లోని సోపోర్ ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య చోటుచేసుకున్న ఎదురుకాల్పుల్లో చిత్తూరు జిల్లాకు చెందిన ఆర్మీ జవాను పంగల కార్తీక్ వీరమరణం పొందడం పట్ల రాష్ట్ర విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన కార్తీక్ త్యాగం, ధైర్యసాహసాలు వెలకట్టలేనివన్నారు. కార్తీక్ కుటుంబానికి అండగా ఉంటాం అని భరోసా ఇస్తూ వారి కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఏపీలో సిస్కో జీసీసీ సెంటర్

- నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం
- సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్ కట్సొదాస్‌కు మంత్రి లోకేష్ వినతి

దావోస్ (చైతన్యరథం): అన్నివిధాల అనుకూల వాతావరణం కలిగిన విశాఖపట్నంలో సిస్కో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటుచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖ బహుళజాతి ఐటీ సంస్థ సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్ కట్సొదాస్‌తో దావోస్‌లోని బెల్వేడేర్‌లో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా వైజాగ్, విజయవాడ, తిరుపతి పరిసరాల్లో అనువైన స్థలం, ప్రతిభ కలిగిన ఐటీ వృత్తినిపుణులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. అమెరికాలోని భారతీయ ఐటీ వర్క్‌ఫోర్స్‌లో 25శాతానికి పైగా తెలుగు కమ్యూనిటీకి చెందిన వారు ఉన్నారు. భారతదేశంలో ఏపీ అతిపెద్ద ఐటీ పూల్‌లలో ఒకటిగా ఉంది. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధనరంగాల్లో నైపుణ్యాభివృద్ధి ద్వారా డీప్-టెక్ హబ్‌గా మార్చడంపై దృష్టి సారించాం. అతిపెద్ద టాలెంట్ పూల్ ఉన్న దృష్ట్యా కంపెనీ దీర్ఘకాల వ్యూహానికి ఏపీ అనువుగా ఉంటుంది. అన్నివిధాలా అనుకూలతలు కలిగిన ఏపీలో కంపెనీ



తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించండి. అతిపెద్ద ఐటీ పూల్ కలిగిన ఏపీలో ఏఐ, నెట్‌వర్కింగ్, సైబర్‌సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

### చర్చించి నిర్ణయం తీసుకుంటాం

సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్ కట్సొదాస్ మాట్లాడుతూ... సాఫ్ట్‌వేర్, నెట్‌వర్క్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఉన్న సిస్కో సిస్టమ్స్ 80 కంటే ఎక్కువ దేశాల్లో 200కి పైగా కార్పొరేట్ కార్యాలయాలతో 84వేల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉందని తెలిపారు. 2024 ఆర్థిక సంవత్సరంలో 54 బిలియన్ డాలర్ల ఆదాయం (రూ.4.6 లక్షల కోట్లు) సాధించిన సిస్కో నెట్‌వర్కింగ్ (ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ), డేటా భద్రత, సహకారం (వాయిస్, వీడియో, డేటా), డేటా సెంటర్‌లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) వంటి రంగాల్లో సాంకేతిక సేవలను అందిస్తోందని తెలిపారు. యుఎస్ వెలుపల సిస్కో అతిపెద్ద గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్ బెంగళూరులో పనిచేస్తోంది. బెంగళూరులో విప్రో, ఇన్ఫోసిస్‌లతో జాయింట్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఉన్నాయి. గో టు మార్కెట్ వ్యూహంతో ప్రపంచవ్యాప్తంగా 2500కు పైగా ఐటీ కంపెనీల భాగస్వామ్యం కలిగి ఉన్నాం. భారత్‌లో త్వరలో 1.5 బిలియన్ డాలర్లు వెచ్చించి ఫ్లెక్స్ సంస్థ తయారీ భాగస్వామిగా కాంట్రాక్ట్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. సమర్థవంతమైన మానవవనరుల కోసం భారత్‌లో కార్యకలాపాలపై దృష్టిసారించాం. ఇందులో భాగంగా 5లక్షలమంది సైబర్ సెక్యూరిటీ నిపుణులకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నాం. సిస్కో ద్వారా శిక్షణ పొందిన వారిలో 95శాతం మంది మంచి ఉద్యోగాలను సాధించి, ఉన్నత విద్యావకాశాలను పొందుతున్నారు. ఏపీ ప్రతిపాదనలపై కంపెనీలోని సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కట్సొదాస్ చెప్పారు.

## ఏపీలో వాహన తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి




- సప్లయ్ చైన్ కార్యకలాపాల విస్తరణకు వ్యూహాత్మక ప్రాంతం
- జడ్‌ఎఫ్ ఫాక్స్‌కాన్ సీఈఓ ఐకీ డోర్ఫ్‌కు మంత్రి నారా లోకేష్ వినతి

దావోస్ (చైతన్యరథం): అధునాతన ప్యాసింజర్ కార్ ఛాసిస్ ఆవిష్కరణలతో గ్లోబల్ సప్లయ్ చైన్ బలాన్ని పెంచుకునేందుకు జాయింట్ వెంచర్‌గా ఆవిర్భవించిన జడ్‌ఎఫ్ ఫాక్స్‌కాన్ ఛాసిస్ మాడ్యుల్స్ సంస్థ సీఈఓ ఐకీ డోర్ఫ్‌తో దావోస్‌లోని బెల్వడేర్ లో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆటోమొబైల్ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటని చెప్పారు. కియా, ఇసుజి వంటి ప్రఖ్యాత సంస్థలు తమ ప్యాసింజర్ కార్ల తయారీ యూనిట్లను ఏపీలో నెలకొల్పాయన్నారు. అశోక్ లే ల్యాండ్, వీర అండ్ ఆజాద్ మొబిలిటీ వంటి బస్ తయారీ రాజువీలు కూడా ఆంధ్రప్రదేశ్ లో తమ తయారీ కార్యకలాపాలను విస్తరించాలని చూస్తున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం పెట్టుబడులకు పూర్తి సానుకూల పర్యావరణ వ్యవస్థ అందుబాటులో ఉంది. ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, సరఫరా సప్లయ్ చైన్ ఏర్పాటుకు విశాఖపట్నం, విజయవాడ, అనంతపురం వ్యూహాత్మక ప్రాంతాలు. జడ్‌ఎఫ్ ఫాక్స్‌కాన్ ఛాసిస్ మాడ్యుల్స్ సంస్థ తయారీ యూనిట్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్‌లోని విశాలమైన రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు.. సప్లయ్ చైన్ కార్యకలాపాలను మెరుగుపర్చుకునేందుకు దోహదపడతాయి. దేశంలో అతిపెద్ద టాలెంట్ పూల్‌గా ఉన్న ఏపీలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై మేం దృష్టి సారించాం. ఏపీలో ఇంజనీరింగ్, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటుకు మీవంతు సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

### కంపెనీ బోర్డులో చర్చించి నిర్ణయం

జడ్‌ఎఫ్ ఫాక్స్‌కాన్ ఛాసిస్ మాడ్యుల్స్ సీఈఓ ఐకీ డోర్ఫ్ మాట్లాడుతూ... భారత్‌లో జడ్‌ఎఫ్ ఫాక్స్‌కాన్ ఛాసిస్ మాడ్యుల్స్, హీరో మోటార్స్ జాయింట్ వెంచర్ చెన్నయ్ లోని ఒరగడమ్‌లో ఒక ప్లాంట్ ను నిర్వహిస్తోందని తెలిపారు. బీఎండబ్ల్యు కంపెనీకి కీలకమైన గ్లోబల్ కస్టమర్‌గా సేవలందిస్తోంది. ఈ ఏడాది జనవరిలో జడ్‌ఎఫ్ రాణే ఆటోమోటివ్ ఇండియాతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటై భారతదేశంలో రాక్ డ్రైవ్ ఎలక్ట్రిక్ పవర్ స్టీరింగ్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలను ప్రకటించాయి. బెంగళూరు, చెన్నయ్, కోయంబత్తూరు, గురుగ్రామ్, హైదరాబాద్, ముంబై, పూణేల్లో కంపెనీ తయారీ యూనిట్లు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీరంగంలో ఫాక్స్‌కాన్ కాంట్రాక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ నైపుణ్యం మాదిరిగానే... ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) కోసం కాంట్రాక్ట్ తయారీకి విస్తరించే ప్రణాళికలను ఫాక్స్‌కాన్ ప్రకటించింది. భారతదేశంలోని ఆటోమొబైల్ కంపెనీలతో తమ ఉత్పత్తులను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది, ప్రస్తుతం భారత్‌లో 4.4 బిలియన్ డాలర్లుగా ఉన్న అమ్మకాలు 2029 నాటికి 8.8 బిలియన్ డాలర్లకు చేరుకోవాలన్నది మా లక్ష్యం. జడ్‌ఎఫ్ ఫ్యాక్స్‌కాన్ ఛాసిస్ మాడ్యుల్ కార్యకలాపాల విస్తరణలో భాగంగా ఆసియాలోని ప్రముఖ ఎన్ ఈవీ కంపెనీలను కొనుగోలు చేయడంపై దృష్టిసారిస్తున్నాం. మాతృ సంస్థ డిజైన్, ఆవిష్కరణ, బ్రాండింగ్‌పై దృష్టి పెట్టాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై కంపెనీ బోర్డులో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని డోర్ఫ్ తెలిపారు.

## అమరావతి అభివృద్ధిలో డిజిటల్ సాంకేతిక సేవలు అందించండి

- దసాల్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లోరెన్స్‌కు మంత్రి లోకేష్ వినతి



దావోస్ (చైతన్యరథం): ఏఐ, డీప్ టెక్ రంగాల అభివృద్ధికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఏపీలోని విశాఖపట్నం/తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటు చేయాలని ఫ్రెంచి సాఫ్ట్‌వేర్ సంస్థ దసాల్డ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లోరెన్స్ వర్జెలాన్‌ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్ లోని బెల్వేడేర్ లో ఫ్లోరెన్స్ వర్జెలాన్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద టాలెంట్ పూల్ ఉన్నందున ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎస్‌ఎంఈ, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటులో భాగస్వామ్యం వహించండి. జూణ, గ్రావీ, 3ఐ మోడలింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై దృష్టి సారించండి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా పాఠ్యాంశాలను రూపొందించడానికి డస్సాల్ట్ సిస్టమ్స్ పరిశ్రమ నిపుణులతో కలసి సహకారం అందించండి. ప్రపంచనగరంగా రూపుదిద్దుకుంటున్న ఏపీ రాజధాని అమరావతిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అమరావతి డెవలప్‌మెంట్ ప్లాన్ల రూపకల్పనలో దసాల్డ్ సిస్టమ్స్ నైపుణ్య సహకారాన్ని అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

దసాల్డ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లోరెన్స్ వర్జెలాన్ మాట్లాడుతూ... గత ఏడాది జూన్‌లో భారత్ లో దసాల్డ్ సిస్టమ్స్ కార్యకలాపాలు ప్రారంభించామన్నారు. 2027 నాటికి 1 బిలియన్ యుఎస్ డాలర్ల ఆదాయాన్ని భారత్‌లో సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

## ఏపీలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్

- ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా గోంట్కోవికోవాకు మంత్రి లోకేష్ వినతి

దావోస్ (చైతన్యరథం): దేశంలో 2వ అతిపెద్ద పొగాకు ఉత్పత్తి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ప్రపంచంలో నెం.1 టుబాకో ఉత్పత్తుల సంస్థ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సౌత్‌ఈస్ట్ ఆసియా వైస్ ప్రెసిడెంట్ (ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్) ఆండ్రియా గోంట్కోవికోవాను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్‌లోని బెల్వేడేర్‌లో ఆండ్రియా గోంట్కోవికోవాతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఫిలిప్ మోరిస్ అనుబంధ సంస్థ అయిన గాడ్ ఫ్రే ఫిలిప్స్ ద్వారా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు గుంటూరు, పరిసర ప్రాంతాలు అనువుగా ఉంటాయని తెలిపారు.



వ్యూహాత్మక విస్తరణకు ఆంధ్రప్రదేశ్ అనుకూల ప్రాంతం. ప్రకాశం, గుంటూరు పరిసర ప్రాంతాల్లో రైతులు పెద్దఎత్తున పొగాకు పంట సాగుచేస్తున్నారు. ఉత్పాదక కార్యకలాపాల కోసం అవసరమైన శ్రామికశక్తి ఏపీలో అందుబాటులో ఉంది. సప్లయ్ చైన్ కార్యకలాపాల అభివృద్ధికి ఏపీ ప్రభుత్వంతోపాటు గుంటూరులో కొలువైన టుబాకో బోర్డు, పొగాకు రైతులు మీకు పూర్తి సహాయ, సహకారాలను అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ 27 గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో మిగులు విద్యుచ్ఛక్తి కలిగి ఉంది. 1054 కి.మీ.ల సువిశాల తీర ప్రాంతం, ఆరు ఆపరేషనల్ పోర్టులు కలిగి మారిటైమ్ ట్రేడ్‌కు అనుకూల వాతావరణం కలిగి ఉందని మంత్రి లోకేష్ తెలిపారు.

### ఉన్నతాధికారులతో చర్చిస్తాం

ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా గోంట్కోవికోవా మాట్లాడుతూ... 2003 నుంచి భారత్‌లో తమ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రపంచంలోనే నెం.1 పొగాకు ఉత్పత్తుల సంస్థ అయిన ఫిలిప్ మోరిస్ గత ఏడాది అంతర్జాతీయంగా రూ.2.5 లక్షల కోట్ల వార్షికాదాయాన్ని సాధించింది. ఫిలిప్ మోరిస్ అనుబంధ సంస్థ గాడ్ ఫ్రే ఫిలిప్స్ ఇంటర్నేషనల్ సిగరెట్ తయారీ యూనిట్లు నవీ ముంబయ్, ఘజియాబాద్‌లో ఉన్నాయి. హర్యానాలోని గురుగ్రామ్ లో కార్పొరేట్ కార్యాలయం ద్వారా సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు ప్రొక్యూర్‌మెంట్ యూనిట్ ద్వారా గాడ్ ఫ్రే ఫిలిప్స్ ఇండియా.. రైతులనుంచి పొగాకు కొనుగోలు చేస్తోంది. పొగాకు సేకరణ, సప్లయ్ చైన్ కార్యకలాపాలతోపాటు స్మోక్ ఫ్రీ సిగరెట్ ఉత్పత్తులపై ప్రస్తుతం దృష్టి సారించాం. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆండ్రియా గోంట్కోవికోవా తెలిపారు.

# ఏపీలో ఇన్‌ల్యాండ్ వాటర్ సేవలను ప్రారంభించండి

**- ఉబెర్ వైస్ ప్రెసిడెంట్ మధుకానన్‌కు మంత్రి లోకేష్ వినతి**



దావోస్ (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్, తక్కువ ఖర్చుతో కూడిన మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ విశాఖపట్నంలో రీజనల్ టెక్నాలజీ హబ్ ఏర్పాటు చేయాలని ఉబెర్ వైస్ ప్రెసిడెంట్ మధుకాననన్‌ను రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్ లోని బెల్వడేర్‌లో మధుకానన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ వాహనరంగం వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో రాష్ట్రమంతటా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాలతోపాటు స్థిరమైన పట్టణ రవాణాకు మద్దతుగా ఉబెర్ ఫ్లీట్‌లో విద్యుత్ వాహనాల (ఈవీ) లను సమగ్రపర్చి సేవలందించాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమైన నదులు, కాలువలు, సరస్సుల వెంబడి ఇన్‌ల్యాండ్ వాటర్ వే సర్వీస్‌లను పరిచయం చేయండి. ఉబెర్ యాప్ ద్వారా శ్రీనగర్ దాల్ సరస్సులో షికారా రైడ్ తరహాలో ఏపీలోనూ స్పీడ్ బోట్ సర్వీసులను ప్రారంభించండి. ఈవీ టెక్నాలజీ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, కస్టమర్ సేవలో డ్రైవర్‌లు, మెకానిక్‌లు, ఫ్లీట్ ఆపరేటర్‌లకు శిక్షణ ఇవ్వడం, అప్‌స్కిల్ చేయడానికి ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)తో కలిసి పనిచేయండి. పర్యాటక రంగానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నందున క్యూరేటెడ్ మార్గాలు, హెరిటేజ్ సైట్‌లలో ఎలక్ట్రిక్ షటిల్ సేవలు, టూరిజం-హెవీ జోన్‌లలో మెరుగైన రైడ్-హెయిలింగ్ సేవలను ప్రారంభించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

ఉబెర్ వైస్ చైర్మన్ మధుకానన్ మాట్లాడుతూ... 2040 నాటికి జీరో ఎమిషన్ సాధనలో భాగంగా ఉబెర్ సంస్థ ఉబెర్ గ్రీన్ పేరుతో ఎలక్ట్రిక్ వాహన సేవలను అందిస్తోందని తెలిపారు. గత పదేళ్లలో ఉబెర్ సంస్థ డ్రైవర్ల భాగస్వామ్యంతో 50 వేల కోట్లరూపాయల వ్యాపారం చేసిందని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని మధుకానన్ చెప్పారు.



# ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

**- ఈవై ఇండియా సీఈఓ రాజీవ్ మెమానికి మంత్రి లోకేష్ వినతి**

దావోస్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెద్దసంఖ్యలో ఐటీ నిపుణులు ఉన్నందున రాష్ట్రంలోని విశాఖపట్నం/తిరుపతిలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈవై ఇండియా సీఈఓ, సీఐఐ ప్రెసిడెంట్ (డిజిగ్నేట్) రాజీవ్ మెమానిని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. దావోస్ లోని బెల్వేడేర్ లో రాజీవ్ మెమానితో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... దేశంలోనే అతిపెద్ద ఐటీ పూల్ కలిగిన ఏపీలో ఏఐ, డీప్ టెక్ పరిశోధనలపై దృష్టిసారించామని తెలిపారు. రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఐటీ నిపుణులు ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం/తిరుపతిలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఐటీ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బ్యాకెండ్ ఐటీ కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తే అక్కడ ఉన్న బలమైన మౌలిక సదుపాయాల ప్రయోజనాన్ని ఈ సంస్థ పొందే అవకాశముందని తెలిపారు. వివిధ రకాల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్న ఏపీలో స్థానిక విశ్వవిద్యాలయాలు, సంస్థల భాగస్వామ్యంతో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీతో సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల్లో నైపుణ్యాభివృద్ధికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని కోరారు. తద్వారా భవిష్యత్తుకు అవసరమైన బలమైన వర్క్‌ఫోర్సును తయారుచేసే అవకాశముందని తెలిపారు.

ఈవై ఇండియా సీఈఓ రాజీవ్ మెమాని మాట్లాడుతూ... తమ సంస్థ భారతదేశంలోని ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు వంటి ప్రధాన నగరాలతో సహా పలు ప్రాంతాల్లో వివిధ పరిశ్రమలకు అవసరమైన వృత్తిపరమైన సేవలను అందిస్తోందన్నారు. దేశంలో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ క్యాపిటల్ ట్రెండ్‌లను హైలైట్ చేస్తూ EY-IVCA నివేదిక వంటి పరిశ్రమ నివేదికలను వెలువరిస్తోందని తెలిపారు. ఇటీవలే తమ సంస్థ ఏఐ రంగంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఈవై.ఏఐ ప్లాట్‌ఫాంను ప్రారంభించిందన్నారు. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాజీవ్ మెమాని తెలిపారు.




దావోస్‌లో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయిన మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్




దావోస్‌లో ఆంధ్రప్రదేశ్ లాంజ్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

# రక్షణ పరికరాల పరిశ్రమ పనులను వేగవంతం చేయండి

**- భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ కళ్యాణికి మంత్రి లోకేష్ వినతి**





దావోస్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో రక్షణపరికరాల తయారీ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బి. కళ్యాణిని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ కోరారు. దావోస్ లోని బెల్వేడేర్ లో కళ్యాణితో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించడానికి అవసరమైన సహాయ, సహకారాలను అందజేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రక్షణరంగంలో ఇతర తయారీదారులను ఆకర్షించేలా మానవవనరులను అభివృద్ధి చేసేందుకు ఏపీలో ఆర్ అండ్ డి, శిక్షణా కేంద్రం ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఏపీలో రక్షణరంగ పరికరాల తయారీ కోర్సులతో కూడిన కొత్త ఐటిఐలను ఏర్పాటు చేయండి, ఇప్పటికే పనిచేస్తున్న ఐటిఐలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ కళ్యాణి మాట్లాడుతూ... కళ్యాణి గ్రూప్ అనుబంధ ఫ్లాగ్ షిప్ కంపెనీ అయిన భారత్ ఫోర్జ్ ప్రపంచంలోనే అతిపెద్ద ఫోర్జింగ్ కంపెనీల్లో ఒకటిగా అవతరించిందని చెప్పారు. యునైటెడ్ స్టేట్స్, జర్మనీ, స్వీడన్, ఫ్రాన్స్ దేశాల్లో 18 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లను కలిగి ఉన్నామని తెలిపారు. తమ సంస్థ తయారుచేసే హైవాల్యూ ఉత్పత్తులను 50కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. భారత్ లో ప్రస్తుతం 11 యూనిట్లు పనిచేస్తున్నాయని, ఎలక్ట్రిక్ వాహన కాంపోనెంట్స్, బ్యాటరీ సిస్టమ్స్ తయారీ విభాగంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇస్రో భాగస్వామ్యంతో ఏరోస్పేస్ కాంపోనెంట్స్‌ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఏపీలోని మడకశిర నియోజకవర్గం ముర్దనహల్లి గ్రామంలో వెయ్యి ఎకరాల విస్తీర్ణంతో రూ.2,400 కోట్ల పెట్టుబడితో రక్షణ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటుకు తాము చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ ఇతర ప్రతిపాదనలపై బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# చెత్త నుంచి సంపద సృష్టిస్తున్న రెండో రాష్ట్రం ఏపీనే

◆చంద్రబాబు ఆలోచనకు రూపమే జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్

◆స్వచ్ఛాంధ్రలో మరిన్ని ప్లాంట్లు రావాలి

◆విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



గుంటూరు, (చైతన్యరథం) : చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లును ఏర్పాటు చేసిందని వెల్లడించారు. గుంటూరులోని జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మంగళవారం సందర్శించారు. చెత్తను ప్రాసెసింగ్ చేసి, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రక్రియను అక్కడి అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గుంటూరు జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్‌లో విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లోని మూడు కార్పోరేషన్లు, ఐదు మున్సిపాలిటీల నుంచి చెత్తను సేకరించి శుభ్రం చేయడంతో పాటు గంటకు 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి ప్లాంట్లు మరిన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి రావాలన్నారు. నాడు చంద్రబాబు దూరదృష్టితోనే ఏపీకి జిందాల్ వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ వచ్చిందని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా చూస్తే రాజధాని ఢిల్లీ తరువాత ఇలాంటి ప్లాంట్లు కేవలం ఏపీలోనే ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో చెత్త సేకరణ సరిగా జరగలేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. అంతేగాకుండా నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెత్త మీద కూడా పన్ను వేశారని గుర్తు చేశారు. సంపద సృష్టించాలంటే పన్నుల రూపంలో వసూలు చేయడం మాత్రమే కాకుండా విద్యుత్ ఉత్పత్తి చేసి కూడా సాధించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిందాల్ ప్రాజెక్ట్ ప్రెసిడెంట్ ఎంవీ చారీ ఇతర అధికారులు పాల్గొన్నారు.



తలసేమియా వ్యాధిపై అవగాహనకు..

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్

◆విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ఫిబ్రవరి 15న నిర్వహణ

◆ హాజరుకానున్న సీఎం చంద్రబాబు

◆మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి వెల్లడి

అమరావతి (చైతన్యరథం): తలసేమియా వ్యాధిపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'యుఫోరియా' మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నట్టు సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఫిబ్రవరి 15న కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కూడా ఆహ్వానిస్తామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ కష్టపడి పైకి వచ్చారు. రాజకీయ రంగంలో ఏమీ ఆశించకుండా ప్రజల కోసం ముందుకు నడిచారు. పేదల కోసం ఎన్నో పథకాలు తెచ్చారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, ఆడపిల్లలకు ఆస్తిలో సమానహక్కు వంటివి ఆయన తెచ్చినవే. ప్రజా నాయకుడు చంద్రబాబు.. ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించారు. ఏ ప్రభుత్వ సహాయం తీసుకోకుండా ముందుకు సాగుతున్నాం. ఫైలిన్, హుద్ హుద్, కేరళలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతో మందికి సాయమందించాం. తలసేమియా బారిన పడిన వారికి సహాయం చేసేందుకు బ్లడ్ బ్యాంక్ నిర్వహిస్తున్నాం. కొందరికి రక్తదానం అంటే భయం, మరి కొందరికి ఇష్టం ఉండదు. రక్తదానం సమాజానికి ఎంతో మంచి చేస్తుంది. ప్రతి రక్తపు చుక్క ప్రజల ప్రాణాలను కాపాడుతుంది. మేము అడిగిన వెంటనే మ్యూజికల్ నైట్ నిర్వహించేందుకు ప్రఖ్యాత సినీ సంగీత దర్శకుడు థమన్ అంగీకరించారు. కుటుంబ సమేతంగా అందరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నా. బుక్ మై షోలో టికెట్లు అందుబాటులో ఉన్నాయి. టికెట్ల అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామని భువనేశ్వరి తెలిపారు.

# మాది ముమ్మాటికీ బీసీల ప్రభుత్వమే

◆తాజా జీవోతో మరోసారి రుజువయ్యింది

◆కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల కేటాయింపుపై మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి, (చైతన్యరథం) : కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులపై రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కల్లు గీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. కల్లుగీత కార్మికుల కుటుంబాల్లో అనందం నింపిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమది బీసీల ప్రభుత్వమని మరోసారి స్పష్టమైందన్నారు. కులవృత్తినే నమ్ముకొని ఇబ్బందులు పడుతున్న కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం చారిత్రక నిర్ణయమన్నారు. గత ప్రభుత్వం చీప్ లిక్కర్‌ను తీసుకొచ్చి కల్లుగీత కార్మికులను రోడ్డున పడేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం మద్యం షాపులు కేటాయించి వారిని



ఆదుకుంటోందన్నారు. గత ప్రభుత్వం బీసీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఆదరణ పథకాన్ని నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం గత ఏడు నెలల కాలంలో అన్ని రంగాల్లో బీసీలకు అధిక ప్రాధన్యత ఇస్తోందన్నారు. బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించడమే కాక బీసీల రక్షణ చట్టాన్ని కూడా తీసుకొస్తోందన్నారు. బీసీలతోపాటు అన్ని వర్గాలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

# కక్ష పూరితంగా ఇల్లు, పెన్షన్ రద్దు చేశారు

◆గత ప్రభుత్వంలో అన్యాయంపై బాధితుల గోడు

◆న్యాయం చేయాలని ప్రజావినతులలో అర్జీలు

◆పరిష్కరించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

మంగళగిరి (చైతన్యరథం): కడప జిల్లా జమ్మలమడుగు మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన మైలాపురం లక్ష్మీదేవి తన సమస్యను వివరిస్తూ 2018లో టీడీపీ ప్రభుత్వం హయాంలో తనకు టిడ్కో ఇల్లు మంజూరైనా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఇల్లు రద్దు చేసినట్లు మంగళవారం ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం చేయాలని వేడుకుంది. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాల యంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అర్జీలు స్వీకరించారు. సమస్యను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎక్కువగా భూ కబ్జాలకు సంబంధించిన ఫిర్యాదులు రాగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కారానికి చర్యలు



తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

– మహానందిపల్లె గ్రామానికి చెందిన షేక్ అనే వ్యక్తి వైసీపీ నాయకుల అండతో దొంగ వికలాంగ సర్టిఫికెట్ పొంది పింఛన్ తీసుకుంటున్నాడని కడప జిల్లా కలసపాడు మండలం మామిళ్లపల్లె గ్రామానికి చెందిన బాలిబోయిన రమణయ్య ఫిర్యాదు చేశాడు. అతనిపై దర్యాప్తు చేసి పింఛన్ రద్దు చేయాలని వినతిపత్రం అందజేశాడు.

– తన కుటుంబం గత 35 సంవత్సరాలుగా సాగుచేస్తున్న వ్యవసాయ భూమిని కొంతమంది వైసీపీ నాయకులు మూడేళ్లుగా రౌడీయిజం చేస్తూ కబ్జా చేయాలని ప్రయ త్నిస్తున్నారని చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన కె.యశ్వంత్ ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

– వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలో తనకు చెందిన 5 ఎకరాల భూమికి సంబంధించిన అడంగల్ రికార్డును ఆన్‌లైన్‌లో తొలగించి చంద్రప్ప అనే వైసీపీ నాయకుడు తన పేరుతో పట్టా నమోదు చేసుకున్నాడని అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం షేక్సానుపల్లి గ్రామానికి చెందిన వడ్డే ఎర్రిస్వామి ఫిర్యాదు చేశారు. తన భూమిని తిరిగి తనకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

– 2019 ముందు తనకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ లభించేదని..వైసీపీ అధికారం లోకి వచ్చిన తరువాత కక్షపూరితంగా తన పింఛన్ రద్దు చేసినట్లు అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం చిన్నతిప్పసముద్ర గ్రామానికి చెందిన బి.ఉత్తమరెడ్డి ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పింఛన్ పునరుద్ధర ణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

– తన కుమారుడు సలీమ్ మొహిద్దీన్ భార్య ప్యారేజాన్ వద్ద రూ.4 లక్షలు అప్పుగా తీసుకున్నట్లు తెలిపారు. ఆ అప్పును తరువాత పూర్తిగా తీర్చినా మొహిద్దీన్ తనకు చెంది న రూ.30 లక్షల విలువైన ఇంటిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని తెనాలి తేలప్రోలు గ్రామానికి చెందిన షేక్ అక్షరున్నీసా ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.





# ఇక ఉద్యమంలా నవోదయం

◆గంజాయి, నాటు సారా నివారణే లక్ష్యం
◆ఈ నెల 29 నుండి ప్రారంభం
◆రాష్ట్రాన్ని నాటు సారా, గంజాయి, రహితంగా మారుస్తాం
◆గత ఐదేళ్లు జే బ్రాండ్ల మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు
◆త్వరలోనే కల్లుగీత కులాలకు 340 షాపులు కేటాయిస్తాం
◆ మంత్రి కొల్లు రవీంద్ర



విశాఖపట్టణం, (చైతన్యరథం) : రాష్ట్రంలో గంజాయి, కల్తీ మద్యం, నాటు సారా రహిత రాష్ట్రాన్ని చూపిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని జెర్రిపోతులపాలెంలోని మద్యం డిపోను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో నాటు సారా లేకుండా చేసి చూపిస్తామన్నారు. ఈ నెల 29వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా నవోదయం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఎవరైనా, ఎక్కడైనా కల్తీ సారా అమ్మినట్లు తెలిసినా, గంజాయి సాగు రవాణాకు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే ఈగల్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో నాటు సారా, గంజాయిపై డేగ కన్ను వేశామన్నారు. గతంతో పోలిస్తే పొరుగు రాష్ట్రాల నుండి మద్యం దిగుమతి చాలా వరకు తగ్గించామని, అది నిషేధించి తీరుతామని అన్నారు.

**ప్రభుత్వ దుకాణాల పేరుతో ప్రాణాలు తీశారు**

గత ఐదేళ్ల పాటు రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో ప్రజల ప్రాణాలు తీశారని మంత్రి రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి మానస పుత్రికలు జే బ్రాండ్ల కారణంగా ప్రజలు కల్తీ సారా, గంజాయి బారిన పడ్డారన్నారు. చివరికి ఏపీ అంటే గంజాయి క్యాపిటల్ అనే స్థాయికి దిగజార్చారన్నారు. ఇప్పటికే గంజాయి, కల్తీ సారా నివారణకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మద్యం అమ్మకాలపై 2శాతం సెస్ వసూలు చేస్తూ దాన్ని మద్యం బాధితులు, గంజాయి, డ్రగ్స్ బాధితుల పునరావాసం కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. బెల్టు షాపులు ఏర్పాటు చేసినా, బ్లాక్‌లో మద్యం అమ్మకాలు సాగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే షాపులు కూడా సీజ్ చేస్తామన్నారు.

**గీత కార్మికుల మద్యం దుకాణాలకు త్వరలో నోటిఫికేషన్**

కల్లుగీత కార్మికుల కోసం కేటాయించిన 340 షాపులకు త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తామని మంత్రి వెల్లడించారు. లైసెన్సు ఫీజులో 50 శాతం సబ్సిడీ అందించి ఆర్థిక తోడ్పాటు ఇస్తున్నామన్నారు. మద్యం షాపుల కేటాయింపును అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**ఎక్సైజ్ లేబుల్ తయారీ కేంద్రం పరిశీలన**

హోలోగ్రాఫిక్ ఎక్సైజ్ లేబుల్ తయారీ కేంద్రాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడ తయారైన బాటిల్ అయినా పూర్తి వివరాలు ఒకే చోట లభ్యమయ్యేలా లేబుల్స్ తయారీ జరుగుతోందన్నారు. గత ఐదు సంవత్సరాల పాటు లేబుల్ అనే మాటే లేకుండా చేశారు. ప్రస్తుతం ట్రాకింగ్ అండ్ ట్రేసింగ్ విధానంతో ఎండ్ టూ ఎండ్ మానిటరింగ్ ఉండేలా లేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. మద్యం తయారు చేసిన ప్రాంతం నుండి కొనుగోలుదారు చేతికి చేరే వరకు ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించామన్నారు. అదే సమయంలో కల్తీ మద్యం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షిస్తున్నామన్నారు.

**మద్యం అక్రమ దిగుమతిని అరికట్టడానికి చర్యలు**

పొరుగు రాష్ట్రాల నుండి మద్యం దిగుమతి అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రజల ప్రాణాల విషయంలో శ్రద్ధ చూపుతూ తయారు చేసిన మద్యానికి ఆరు దశల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. జే బ్రాండ్లను పూర్తిగా నిరోధించి ఇప్పటికే 150కి పైగా కొత్త బ్రాండ్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరో 148 బ్రాండ్లు టెండర్ కమిటీ వద్ద రిజిస్టర్ చేసుకున్నాయి. గతంలో కల్తీ మద్యం కారణంగా వేలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరగా కొంతమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. అలాంటి దుస్థితి ఎవరికీ కలగకుండా ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రవీంద్ర భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడండి

◆ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన

హిందూపురం (చైతన్యరథం): ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. మంగళవారం హిందూపురం రవాణా అధికారులు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణం పోతే మళ్లీ వస్తుందా... అందుకే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించి బైకులు నడపాలని సూచించారు. అలాగే కార్లు నడిపేవారు సీట్ బెల్టులు పెట్టుకోవాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఇటీవల సోషల్ మీడియా ఫాలోయింగ్ కోసం బైకులపై స్టంట్లు చేస్తున్నారని, లైకుల కోసం బైకులపై ఫీట్లు చేయడం సరికాదన్నారు. జీవితం చాలా విలువైనదన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎక్కడా నిబంధనలు అతిక్రమించవద్దని బాధ్యత గల పౌరులుగా నడుచుకోవాలని బాలకృష్ణ హితవు పలికారు. కాగా, ఈ కార్యక్రమంలో బాలకృష్ణ హెల్మెట్ ధరించి బుల్లెట్ నడిపారు.



# విశాఖ ఉక్కును నిలబెట్టిన కూటమి

◆ప్రైవేటీకరణ నిరోధం చారిత్రక విజయం
◆ఢిల్లీ వెళ్లిన బాబు ఉక్కు సంకల్పం సాధించారు
◆జగన్ వెళ్ళి స్వంత పనులు చూసుకున్నారు
◆సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు, (చైతన్యరథం) : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిరోధించడం కూటమి ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, 7. 3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో, లక్షకు పైగా ప్రజలకు ఉపాధి అందిస్తూ, 22 వేల ఎకరాలలో నిర్మించిన విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగు ప్రజల సెంటిమెంట్ అన్నారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అంటూ తెలుగు ప్రజల సంఘటిత పోరాట ఫలితంగా పరిశ్రమ దక్కిందన్నారు. ఈ ఉద్యమంలో 30 మంది తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమం ఆ రోజుల్లో అతి పెద్ద ఉద్యమమన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం దేశ ఆర్థిక ప్రగతికి ఎంతగానో తోడ్పడుతోందన్నారు. ఎంతో గొప్ప టెక్నాలజీ, నైపుణ్యం కలిగిన కార్మికులతో ప్రగతి పథంలో నడిచిన విశాఖ ఉక్కును కేంద్రప్రభుత్వంలో ఎకనామిక్ అఫైర్స్ కమిటీ నష్టం వస్తున్నదన్న కారణంతో నూరుశాతం ఈక్విటీ షేర్లు ఉపసంహరణకు ప్రయత్నించిందన్నారు. ఆ సమయంలో ఉత్తరాంధ్ర ప్రజలు, తెలుగుదేశం, జనసేన, విశాఖ ఉక్కు కార్మికులు వ్యతిరేకించారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ఉద్యోగులు 1500 రోజుల పాటు చేసిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కారణంగా లక్ష మంది ఉద్యోగ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయం విరమించుకోకుంటే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నడపాలని 2021లో యువ మంత్రి లోకేష్ ఉద్యమం చేశారన్నారు. గత పార్లమెంటులో 22 ఎంపీల బలమున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని అధినేతలు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ప్రగల్భాలు పలికి, ఎన్నో సార్లు ఢిల్లీ పర్యటనలు చేసి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి తమ స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకున్నారన్నారు. గత 6 నెలల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ ఉక్కు కర్మాగారంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని పునరాలోచించాలన్న విషయంపై ప్రధానమంత్రి, హోమ్ మంత్రి, ఉక్కు పరిశ్రమల మంత్రిని ఒప్పించి, 11 వేల 400 కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ సాధించుకొచ్చారన్నారు. అంతేకాక అమరావతి నిర్మాణానికి కూడా 31 వేల కోట్ల రూపాయలు సాధించారన్నారు. వాటితో పాటు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరుగులెత్తించడంతోపాటు ప్రాజెక్ట్ నిర్మాణానికి 12 వేల 500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంపై కేంద్ర ప్రభుత్వం ఉంచిన నమ్మకానికి తార్కాణమన్నారు. రాష్ట్ర ప్రజలపై, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనా దక్షతపై నమ్మకంతో ఇటీవల విశాఖపట్టణంలో 2 . 08 లక్షల కోట్ల రూపాయల పెట్టుబాటులతో వివిధ పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపనలు చేయడం ఒకెత్తయితే, పారిశ్రామిక పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన గమ్యస్థానమని ప్రధానమంత్రి ప్రకటించడం మరొకెత్తన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసానికి పాల్పడిందన్నారు. కేంద్రంతో రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడకుండా తమ స్వంత ప్రయోజనాలకోసం వైసీపీ పాటుపడిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించి, 11 వేల 400 కోట్ల రూపాయల ప్రత్యేక అందించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోమ్ మంత్రి అమిత్ షా, ఉక్కు శాఖ మంత్రికి మంత్రి పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాక్రిష్ణయ్య (చంటి), ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు నిధులు

- ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది
- గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- అనకాపల్లిలో కొత్త స్టీల్ ప్లాంటుకు చర్యలు
- దావోస్ పర్యటనలో ఒప్పందం కుదిరింది
- స్టీల్ ప్లాంటు కబ్జాకు జగన్ ముఠా యత్నం
- ఉత్తరాంధ్రను దోపిడీ చేసి నాశనం చేశారు
- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విశాఖపట్నం (చైతన్యరథం): లక్షల మంది పోరాటం, వందల మంది ప్రాణ త్యాగాల తో విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నాం..అలాంటి పరిశ్రమను ఆదుకునేలా కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర సంతోషం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం గంటా శ్రీనివాసరావు వంటి వారు రాజీనామాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులు వందల రోజులుగా చేపట్టిన దీక్షలకు ఫలితం దక్కిందని పేర్కొం టూ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే నినాదానికి చంద్రబాబు మరోసారి ప్రాణప్రతిష్ఠ చేశారని తెలిపారు. గతంలోనూ విశాఖ ఉక్కును కాపాడేందుకు చంద్రబాబే పోరాడారు.. ఇప్పుడు కూడా చంద్రబాబు చొరవతోనే నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లు జగన్‌రెడ్డి విశాఖ ఉక్కును ఏ విధంగా కబ్జా చేయాలా అని ఆలోచించారే తప్ప ఆదుకోవడానికి ప్రయత్నించలేదని మండిపడ్డారు. దక్షిణ కొరియాకు చెందిన పోస్కో కంపెనీతో చీకటి ఒప్పందాలు చేసుకుని భూములు కొట్టేయాలనుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖ ఉక్కుకు మాంగనీసు గనులను 50 సంవత్సరా లకు కేటాయించినట్లు తెలిపారు. విశాఖ వాసుల చిరకాల కోరిక అయిన రైల్వేజోన్ గత ఐదేళ్లు ఎందుకు పూర్తి చేయలేదో జగన్‌రెడ్డి, వారి ముఠా సమాధానం చెప్పాలని ప్రశ్నిం చారు. కూటమి అధికారంలోకి రాగానే రైల్వే జోన్ కోసం 52 ఎకరాలు కేటాయించి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులను వేగవంతం చేశామని, 2026 నాటికి భోగాపురం విమానాశ్రయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విశాఖ కేంద్రంగా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రధాని నరేంద్ర మోదీ తాజా పర్యటనలో శ్రీకారం చుట్టారు.



## గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

గ్రీన్ ఎనర్జీకి ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా చేసేలా పనులు చేపట్టాం. అనకాపల్లిలో కొత్త స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా దావోస్‌లో ఈ రోజే చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు, ఉపాధికి కేంద్రంగా నిలుపు తాం. రుషికొండకు బోడిగుండు కొట్టి రూ.500 కోట్ల ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న దుర్మార్గుడు జగన్‌రెడ్డి. రూ.5 వేల కోట్ల విలువైన దసపల్లా భూములను కొల్లగొట్టే ప్రయ త్నం చేశాడు. రూ.1000 కోట్ల విలువైన వాల్తేరు క్లబ్ కొట్టేసేందుకు ప్రయ త్నించాడు. విశాఖలో టీసీఎస్ ఏర్పాటుకు ఇప్పటికే ఒప్పందం చేసుకున్నాం. గూగుల్, అదానీ డేటా సెంటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. స్టార్ట్ అప్ కంపెనీలకు అండగా నిలిచే లక్ష్యం తో నిర్మించిన మిలీనియం టవర్స్‌ను జగన్‌రెడ్డి కుట్ర పూరితంగా ఖాళీ చేయించాడు. పోలవరం ఎడమ కాలువను కూడా పూర్తి చేసి పోలవరం నుంచి బాహుదా వరకు అన్ని నదులను అనుసంధానిస్తాం. ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేసి చూపిస్తాం. విశాఖ ఉక్కు చరిత్రలో, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోవడం తథ్యమని స్పష్టం చేశారు.

# సీఎంఏలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

- 104 మందికి 97 మంది ఉత్తీర్ణత
- బీసీ సంక్షేమ మంత్రి సవిత హర్షం



అమరావతి(చైతన్యరథం): సీఎంఏ (సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ) ఫౌండేషన్ పరీక్షల్లో ఎంజేపీ గురుకుల కళాశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ పరీక్షకు 104 మంది విద్యార్థులు హాజరుకాగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో 18 ఎంజేపీ గురుకుల కళాశాలలకు చెందిన 104 మంది విద్యార్థులు సీఎంఏ ఫౌండేషన్ పరీక్షకు శిక్షణ తీసుకున్నారు. వారికి నెల్లూరుకు చెందిన రావూస్ విద్యాసంస్థ ఉచితంగా ఆన్‌లైన్ ద్వారా శిక్షణ అందజేసింది. ఇటీవల ఫలితాలు విడుదల కాగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు. వారంతా సీఎంఏ ఇంటర్మీడియట్ అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో గట్టెక్కి తే సీఎంఏ ఫైనల్ చేరుకోనున్నారు. సీఎంఏ ఫౌండేషన్ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధిం చిన విద్యార్థులకు ప్రైవేటు కంపెనీల్లో రూ.30 నుంచి రూ.40 వేల ప్యాకేజీ లభించే అవకాశముంది. 97 మంది గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత మంగళవారం ఒక ప్రక టనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేసిన రావూస్‌కు, కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

బీసీ విద్యా ర్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అత్యుత్తమ స్థానాలకు చేరుకో వాలని ఆకాంక్షించారు. బీసీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో అత్యుత్తమ విద్య అంది స్తున్నారనడానికి ఎంజేపీ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభే ఇందుకు నిదర్శన మని పేర్కొన్నారు.

# జాతీయ రహదారులకు భూసేకరణ వేగవంతం

**సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలి - సీఎస్ విజయానంద్ ఆదేశం**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వివిధ జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్ట ర్లు, సంయుక్త కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ, బైపాస్ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, అటవీ అనుమతుల మం జూరు తదితర పెండింగ్ అంశాలపై మంగళవారం సచివాలయం నుంచి రెవెన్యూ, అటవీ, టీఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారులతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జాతీయ రహదారు లు వంటి ప్రాధాన్య రహదారుల నిర్మాణం, విస్తరణకు అవసరమైన భూసేకరణ ప్రక్రి యను వేగవంతంగా పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించే విధంగా కలెక్టర్లు, జేసీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతుల మంజూరుపై సమీక్షించారు. భూసేకరణకు సంబంధించిన నిబంధనల ప్రకారం రైతులకు నష్ట పరి హారాన్ని అందించి సకాలంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి ఆయా నిర్మాణ సంస్థలకు అందించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో వివిధ సమస్యలను సకా లంలో పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, టీఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అదనపు పీసీసీఎఫ్ రాహుల్ పాండే, ఎన్‌హెచ్ ఏఐ రీజనల్ అధికారి ఆర్.కె.సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేశ్‌కుమార్ పాల్గొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, జేసీలు వర్చువ ల్‌గా పాల్గొన్నారు.

# మార్చి నాటికి లక్ష ఇళ్ల నిర్మాణం

- లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయిస్తాం
- అర్హులైన ప్రతి పేదకూ ఇల్లు సీఎం ఆశయం
- లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలి
- గృహ నిర్మాణ, ఐపీఆర్ మంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు (చైతన్యరథం): రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ఇల్లు అందించాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని, వచ్చే మార్చి నాటికి లక్ష గృహ నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిం చి ఇంటి తాళాలు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపడతారని గృహ నిర్మాణ, సమా చార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఏలూరు మండలం పోణంగిలో ఎన్టీఆర్ గృహ లేఅవుట్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ య్య (చంటి), జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, గృహ నిర్మాణ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, తాగునీరు, డ్రైనేజి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన ప్రతీ నిరుపేదకు గృహం అందించాలన్న ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయా ల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పోణంగి లేఅవుట్‌లో 7035 గృహాలకు గాను 5667 మందికి మంజూరు మంజూరు చేయడం జరిగిందని, 875 ప్రారంభించార న్నారు. లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశాలకు అనుగుణంగా గృహాలను సిద్ధం చేయాలని



అధికారులను మంత్రి ఆదేశించారు. లేఅవుట్‌లలో ఇసుక కొరత లేకుండా వారంరోజుల్లో స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. 80 శాతానికి పైగా నిర్మాణపనులు పూర్తయిన గృహాలను పూర్తి చేయడంలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోణంగి లేఅవుట్‌లో మార్చి నాటికి రెండు వేల గృహాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. లే అవుట్లలోని గృహాలకు విద్యుత్, తాగునీరు, డ్రైనేజి పనులను కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసేలా అధి కారులు పర్యవేక్షించాలని సూచించారు. పనులు పూర్తికావడంలో అధికారుల లోపం ఉంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని మంత్రి హెచ్చరించారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు. ఏలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని పట్టుదలతో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కృషి చేస్తున్నారని తెలిపారు.

**గృహనిర్మాణానికి అదనపు నిధులపై పరిశీలన**

ఇళ్ల నిర్మాణానికి డ్వాక్రా మహిళలకు ఇచ్చే రుణాన్ని రూ.35 వేల నుంచి లక్షకు పెంచే అంశాన్ని, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలకు గృహ నిర్మాణానికి రూ.50 వేలు, రూ.75 వేలు అదనంగా అందించే విషయాన్ని సీఎం పరిశీలిస్తున్నారని వివరించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు 2026 డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలని, లేకుంటే గృహాల మంజూరును రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు గృహాల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను పట్టాలెక్కించి త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటుందని, ఎన్టీఆర్ గృహ లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ భానుప్రతాప్, తహసీల్దార్ శేషగిరిరావు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

**కొమడవోలు లేఅవుట్ పరిశీలన**

అనంతరం కొమడవోలులోని ఎన్టీఆర్ గృహ లేఅవుట్‌ను మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు విద్యుత్, తాగునీరు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరగా మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశించా రు. తమ లేఅవుట్‌లో గృహ నిర్మాణ మెటీరియల్‌ను కొందరు దొంగలు దొంగిలి స్తున్నారని ఫిర్యాదు చేయగా పోలీస్ పెట్రోలింగ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఇక్కడ లేఅవుట్‌లో మార్చి నాటికి 1500 గృహాలు పూర్తి చేయాలని ఆదేశించారు.

# విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీపై త్వరలోనే నిర్ణయం

- మెరుగైన సేవలతో కష్టపడి పనిచేస్తున్నారు
- ఏఈలు, లైన్‌మెన్ల కొరతను అధిగమిస్తాం
- రెన్యూవబుల్ ఎనర్జీకే ఎక్కువ అవకాశాలు
- శాఖ నుంచి విద్యుదుత్పత్తికి కృషిచేయాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ఏపీఎస్ఈబీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



విజయవాడ(చైతన్యరథం): విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ వివిధ దశల్లో ఉందని, దానిపై త్వరలోనే ముఖ్యమంత్రి సమక్షంలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం అవెన్యూ కన్వెన్షన్ హాలులో విద్యుత్ ఉద్యోగులు (ఏపీఎస్ఈబీ) సమావేశంలో పాల్గొని ఉద్యోగుల నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఇంజనీర్లు సంస్థ మనుగడ కోసం రాత్రింబవళ్లు పనిచేస్తారని కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలతో పోల్చుకుంటే రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థగా కాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని కొనియాడారు. జిల్లాల్లో ఏఈలు, లైన్‌మెన్ల సిబ్బంది కొరత ఉందని దాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయినా విద్యుత్ సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి సంస్థ కోసం పనిచేస్తున్నారన్నారు. విజయవాడ వరదల్లో బాధితులకు అండగా ఉంటూనే ముఖ్యమం త్రి చంద్రబాబుకు రూ.10 కోట్లు ముందుగానే విద్యుత్ ఉద్యోగులు విరాళంగా అందిం చారని గుర్తుచేశారు. వివిధ శాఖల సిబ్బంది వారిని స్ఫూర్తిగా తీసుకుని వరద బాధితు లకు విరాళాలు అందించారని పేర్కొన్నారు. ప్రతి ఏడాది పవర్ సెక్టార్‌లో 6-7 శాతం పెరుగుదల కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇటీవల రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా పెట్టు బడులు ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 గిగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. మన సంస్థ నుంచి కూడా 7 నుంచి 8 గిగా వాట్ల ఉత్పత్తి చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ ఉద్యోగుల తెలియజేసిన సమస్యలను పరిశీలిస్తామని, వారి సమస్యలను తమ సమస్యలుగా ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఏపీ జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు మాట్లాడుతూ సివిల్ సర్వీసులోకి రాకుముందు వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో ఇంజనీర్‌గా పనిచేశానన్నారు. విద్యుత్ ఇంజనీర్ల కష్టపడే తత్వం తెలుసని వివరించారు. ముఖ్యమంత్రి, మంత్రితో మాట్లాడి రాబోయే రోజుల్లో ఇంజనీర్ల సంఖ్య పెంచుతామన్నారు. విద్యుత్ సంస్కరణల తరువాత విద్యుత్ ఇంజనీర్ల పాత్ర అద్వితీయంగా పెరిగిందన్నారు. ప్రతి షిఫ్ట్‌లో ఇంజనీర్లు బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. పవర్ సెక్టార్‌లో వస్తున్న క్లీన్ ఎనర్జీ పాత్రపై నేడు అందరూ చర్చిస్తున్నారని, దావోస్‌లో కూడా ముఖ్యమంత్రితో ఎక్కువమంది దీనిపైనే దృష్టిపెట్టిన విషయం మనం చూడొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో ఎండీ కీర్తి చేకూరి, ఏపీఎస్ఈబీ నాయకులు శామ్యూ ల్, నాగప్రసాద్, రామారావు, గోపాలకృష్ణ, శైలేంద్ర, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# జగన్‌లా కక్ష రాజకీయాలు చేయం

- దళితుల ఓట్ల కోసమే అంబేద్కర్ స్మృతివనం
- పూర్తికాకుండానే ప్రారంభించి మోసగించారు
- పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు
- పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తాం
- మంత్రి బాలవీరాంజనేయస్వామి



విజయవాడ(చైతన్యరథం): జగన్ లాగా తాము కక్ష సాధింపు రాజకీయాలు, ప్రజా ధనం దుర్వినియోగం చేయమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనే యస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆయన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వ రరావుతో కలిసి విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనాన్ని సందర్శించి మిగిలిపోయిన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నవ్యాం ధ్ర రాజధానిలో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు 2014- 19లో టీడీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అందుకు అనుగుణంగా అమరా వతిలో స్థలం కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాం. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక చంద్రబాబుకు మంచి పేరొస్తుందన్న దుర్బుద్ధితో ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేసి జగన్ తన కక్ష సాధింపు రాజకీయాల కోసం అంబేద్కర్‌ను సైతం అవమానించాడని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు దళితుల ఓట్ల కోసం విజయవాడలో హడావుడిగా అంబేద్కర్ స్మృతి వనం చేపట్టి పనులు పూర్తికాకముందే ప్రారంభించి ఫేక్ రాజకీయాలు చేశారని మండిప డ్డారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. జగన్ లాగా కక్ష సాధింపు రాజకీయాలతో ప్రజాధనం దుర్వి నియోగం చేయబోమని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు పనిచేస్తున్నారు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధికి చంద్రబాబు కృషి

- దర్తి ఆబా పథకంతో స్వర్ణ ఆంధ్ర వైపు అడుగులు
- రూ.155 కోట్లు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం
- రైతుల కోసం మల్టీ పర్పస్ మార్కెటింగ్ కేంద్రాలు
- పోడు భూముల అభివృద్ధికి జమకానున్న నిధులు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు నరహరి



అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ సహకారంతో గిరిజనులను అభివృద్ధి వైపు నడిపించడానికి ప్రతి అవకాశాన్ని ఉపయోగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజ నులను స్వర్ణ ఆంధ్ర వైపు నడిపిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రతిపాదనలు పంపుతూ వాటికి కేంద్రం నుంచి ఆమోదం పొందేలా చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతి పాదనలకు కేంద్రం 'దర్తి ఆబా జన్ జాతీయ్ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' కింద రూ.155 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. వీటిలో 31 చోట్ల వసతిగృహ భవనాల నిర్మాణానికి రూ.75.39 కోట్లు, 39 చోట్ల తరగతి గదుల నిర్మాణానికి రూ.42.20 కోట్లు, 40 ప్రాంతాల్లో పాఠశాలలు, వసతిగృహాల్లో మరమ్మతులు, నవీకరణకు రూ. 13.13 కోట్లు, ఫర్నిచర్ కొనుగోలుకు 39 గిరిజన పాఠశాలలకు రూ.4.15 కోట్లు, 23 గురుకులాల్లో ఉపాధ్యాయ, సిబ్బంది వసతిగృహాల నిర్మాణానికి రూ.20.70 కోట్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు విడుదలకు కేంద్రం మంజూరుచేయడం హర్షణీయమన్నారు. అలాగే గిరిజన రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా పంట ఉత్పత్తులకు తగిన ధర దక్కేలా మల్టీపర్పస్ మార్కెటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రతిపాదనకు కూడా కేంద్రం పచ్చజెండా ఊపినట్లు చెప్పారు. తొలిదశలో సీతం పేట, పాడేరు, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్పురం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలో ఒక్కోచోట మొత్తంగా ఆరు కేంద్రాల ఏర్పాటుకు రూ.కోటి చొప్పున మొత్తం రూ.6 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. రైతుబజార్ల తరహాలో వీటిని ఏర్పాటు చేసి రోజువారీ విక్రయాలు పూర్తయిన తర్వాత మిగిలిన పంటను అక్కడే నిల్వ చేసుకునేలా గోదాము లను నిర్మించి డ్రైయింగ్ యార్డు, ప్రాసెసింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం గిరిజనుల అభివృద్ధిపై చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. గిరిజనులకు రాష్ట్ర ప్రభు త్వం అందించిన ఆటవీ హక్కులు కలిగిన పోడు భూములను అభివృద్ధి చేసి సుస్థిర ఆదాయం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 15 జిల్లాల పరిధిలో ఫారెస్ట్ రైట్ యాక్ట్ (ఎస్ ఆర్ఎ) సెల్స్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. వీటిలో ఇద్దరు చొప్పున, రాష్ట్రస్థాయి సెల్‌లో మరో ముగ్గురు సిబ్బందిని నియమించనుందని వివరించారు. వీటన్నింటికి 2024-25కి కేటాయించిన నిధులు 15 రోజుల్లో రాష్ట్ర ఖజానాకు జమకానున్నాయని చెప్పారు. నెలరోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని, ఆరేడు నెలల్లో వీటిని పూర్తి చేయాలని అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంపై హర్షం వ్యక్తం చేశారు.

# గీత కార్మికులకు మద్యం షాపులతో మేలు

- లైసెన్సు ఫీజులో రాయితీతో ప్రయోజనం
- చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి సవిత



అమరావతి(చైతన్యరథం): కల్లుగీత కార్మికులకు 340 మద్యం షాపుల కేటాయిస్తూ జీవో జారీ చేయడంపై బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మద్యం షాపుల లైసెన్స్ ఫీజులోనూ 50 శాతం రాయి తీ ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదో చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను సీఎం చంద్రబాబు ఒక్కొక్కటికీ నెరవేర్చుకుంటూ వస్తు న్నారన్నారు. దీనిలో భాగంగా కల్లు గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం కేటాయిస్తామని చెప్పిన హామీని నెరవేర్చారు. కల్లు గీత కార్మికులకు 340 మద్యం షాపులు కేటాయిస్తూ జీవో జారీ చేశారు. కల్లు గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపుల లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. మద్యం షాపుల కేటాయింపుతో కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఎంతో ఆర్థిక లబ్ధి కలుగు తుందన్నారు. లైసెన్స్ ఫీజులో రాయితీ ఇవ్వడం వల్ల ఆర్థిక మేలు కలుగుతుందన్నారు. తమది బీసీల ప్రభుత్వమని మరోసారి నిరూపితమైంది.. బీసీల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. గత బడ్జెట్‌లో ఏపీ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో బీసీలకు రూ.39,007 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. బీసీ కార్పొ రేషన్లకు పాలక మండళ్లు నియమించడమే కాకుండా నిధులు కూడా కేటాయించిన విషయాన్ని ప్రస్తావించారు.

## వైసీపీ హయాంలో టీడీపీ నాయకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు : హోంమంత్రి



విజయనగరం (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని రాష్ట్ర హోం మంత్రి, విజయనగరం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటుందని వారి సేవలను ఎన్నటికీ మరిచిపోదని ఆమె ప్రకటించారు. మంగళవారం విజయనగరం మెకానిక్ టెంపుల్‌లో జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనిత మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్‌లు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించుతారని చెప్పారు. ఎన్నికల్లో త్యాగాలు చేసిన నాయకులకు నామినేటెడ్ పదవులు భర్తీలోన్యాయం చేస్తున్నారని వివరించారు. అధికారంలో ఉన్న ప్రజాప్రతితులు వారిలో ఒకరోజు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని ఆమె ప్రకటించారు.

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో టీడీపీ సభ్యత్వం తీసుకుని ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించడం జరిగిందని చెప్పారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకట్రావు కోళ్లలలిత కుమారి, కొండ్రు మురళీమోహన్, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మాజీ మంత్రులు పతివాడ నారాయణస్వామినాయుడు, సుజయ్ కృష్ణ రంగారావు, మార్క్ఫెడ్ అధ్యక్షుడు కర్రోతు బంగారురాజు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం రాత్రి విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ జిల్లా పోలీసు, ఆర్మ్ రిజర్వు కార్యాలయాల అభివృద్ధికి, ఆధునీకరణకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని ఎస్పీ వకుల్ జిందాల్ ను కోరారు. పోలీసు కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది నిర్వర్తించే విధులు, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## రికార్డు స్థాయిలో రోడ్లు వేశాం : గుమ్మడి



విజయనగరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఆరు నెలల లోనే రికార్డు స్థాయిలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కొత్త రోడ్లు వేశామని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చెప్పారు. మంగళవారం మెంటాడ మండలం పెదమేడపల్లిలో 16 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ఆమె ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, మంత్రి నారా లోకేష్ దేశంలోనే అత్యున్నత పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకున్నారని వివరించారు. గిరిజన గ్రామాల్లో రామ మందిరాలు నిర్మించాలని, ఎర్రగడ్డ వలసలో రోడ్లు వేయించాలని గిరిజన గ్రామాలు ప్రజలు మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం అందించారు.

## యువకుడి ప్రాణం తీసిన పొగమంచు



కంచిలి (చైతన్యరథం): ఎదురుగా వస్తున్న లారీని వేగంగా కారుతో ఢీకొట్టిన ఘటనలో హరీష్కుమార్ పాణిగ్రహి(31) మృతి చెందాడు. కంచిలి ఎస్సై పారినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. బారువ గ్రామానికి చెందిన హరీష్, అనీల్ కుమార్ పాణిగ్రహిలు స్నేహితుడిని తీసుకొచ్చేందుకు ఆదివారం అర్ధరాత్రి పలాస రైలు నిలయానికి కారులో వెళ్లారు. అనంతరం మిత్రుడిని ఇంటి వద్ద దించి తిరుగు ప్రయాణమయ్యారు. 5 గంటల సమయంలో జలంత్రకోట సమీపంలో పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న లారీని కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో హరీష్ అక్కడికక్కడే మృతి చెందగా, అనీల్ కుమార్‌కు రెండు కాళ్లు విరగడంతోపాటు ఛాతీ, తల, ఇతర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని పోలీసులు, హైవే అత్యవసర వాహన సిబ్బంది సోంపేట సామాజిక ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి శ్రీకాకుళం తీసుకెళ్లారు.

## స్కాన్ చేయండి ... అభిప్రాయం చెప్పండి




యలమంచిలి (చైతన్యరథం): అన్న క్యాంటీన్‌లలో ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, క్యాంటీన్ల నిర్వహణ తీరుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నది. ఇందుకోసం ఆయా క్యాంటీన్ల వద్ద క్యూ ఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి, భోజనం చేయడానికి వచ్చే వారి అభిప్రాయాలను కోరుతుంది. పట్టణ ప్రాంతాల్లో నిరుపేద కార్మికులు, దినసరి కూలీల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్'లను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడ ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం/ మధ్యాహ్నం, రాత్రి భోజనం పెడుతున్నారు. భోజన సరఫరా బాధ్యతను స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. అయితే అల్పాహారం, భోజనం నాణ్యతపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించాలని ప్రభుత్వం భావించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయించింది. డిజిటల్ లావాదేవీల తరహాలో క్యూ ఆర్ కోడ్‌ను అమల్లోకి తెచ్చింది. ఎలమంచిలిలోని కొమ్మాయిగుండం వద్ద నిర్వహిస్తున్న క్యాంటీన్ లోపల, బయట గోడలపై క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ భోజన చేయడానికి వచ్చిన వారు.. తమ చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ఈ క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు. క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే 'ఈ క్యాంటీన్‌ను సకాలంలో తెరుస్తున్నారా? ఆహార పదార్థాలు నాణ్యతగా ఉంటున్నాయా? పరిశుభ్రతను పాటిస్తున్నారా? అని మూడు ప్రశ్నలు వస్తాయి. వీటికి అవును/ లేదు అని అప్షన్ వున్నచోట ఏదో ఒకదానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. ఈసందర్భంగా మునిసిపల్ కమిషనర్ బీజేఎస్‌పీ రాజు మాట్లాడుతూ, అన్న క్యాంటీన్‌లో ఆహార పదార్థాల నాణ్యత, క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజల నుంచి తెలుసుకునేందుకు ప్రభుత్వం క్యూ ఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిద్వారా వచ్చే సమాచారాన్నిబట్టి క్యాంటీన్‌ను మరింత సమర్థంగా నిర్వహిస్తామని తెలిపారు.

## సాగునీరు అందించి పంటలను కాపాడండి

ఆముదాలవలస (చైతన్యరథం): వంశధార కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీరు అంది.. రెండో పంట పండించుకోవచ్చునుకున్న రైతుల ఆశలు నీరుగారుతున్నాయి. ఖరీఫ్ పూర్తికాగానే వంశధార అధికారులతో పాటు స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ పలు గ్రామ సభలు, సమావేశాల్లో ఈ ఏడాది రబీ సాగుకు వంశధార నీరు అందించలేమని ప్రకటించారు. అయితే గత రెండు నెలల్లో ఏర్పడిన అల్పపీడనాలు, పెంగల్ తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అనుకూలించడంతో సుమారు 20 గ్రామాల్లో రైతులు రెండో పంట కింద వరిసాగు చేపట్టారు. వర్షాలతో అనుకూల వాతావరణం కనిపించడంతో వంశధార అధికారులు కూడా కుడి ప్రధాన కాలువ ద్వారా కొంతమేర నీరు విడుదల చేయడంతో రైతులు ఆశాభావంగా పంటపై దృష్టసారించారు. ప్రస్తుతం హిరమండలం వద్ద వంశధార జలాశయంలో నీరు పూర్తిస్థాయిలో లేకపోవడంతో కుడి ప్రధాన కాలువ నీరు లేక వెలవెలబోతుంది. దీంతో చివరి దశలో ఉన్న వరి మొనలు ఎండిపోవడమే కాకుండా పొలాలు కూడా పగళ్లు దేరిపోతున్నాయి. ఎల్ఎన్ పేట, సరుబుజ్జిలి, ఆమదాలవలస, శ్రీకాకుళం, గార మండలాల్లో వరి పంట సాగు చేస్తున్నారు.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కలగుజేసుకోవాలని కొండవలస గ్రామ సర్పంచ్ లావేటి విశ్వేశ్వరరావుతో పాటు కొంతమంది రైతులు కోరతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ

- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడానికి టీడీపీ మొదటి నుంచి కృషి చేస్తోంది : యార్లగడ్డ



గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆత్కూరు గ్రామంలో రూ.76 లక్షల మేర నిధులతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణానికి మహర్దశ వచ్చిందని అన్నారు. గ్రామాలతో పాటు జాతీయరహదారులను కలుపుతూ అనుసంధానంగా రోడ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆంధ్రుల హక్కు గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించడానికి తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కృషి చేస్తోందన్నారు. పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జువింపచేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్ళిన ప్రతిసారి కేంద్రం ద్వారా మన రాష్ట్రానికి శుభవార్తను చెబుతూనే ఉందన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించేందుకు రూ.11.440 కోట్ల ఆర్థిక ప్యాకేజీకి మంజూరు చేస్తూ కేంద్ర ఆర్థిక వ్యవహరల క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేయడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఎంతో ఉందన్నారు. అమరావతి పోలవరం కు కేంద్రం నిధులు మంజూరు చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కేసుల నుండి విముక్తి చేయాలనీ రాష్ట్రాన్ని తాకట్టు పెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు బిన్నంగా రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా హస్తిన పర్యటన చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మైనస్ డిగ్రీల చలిలో యువకుడి లా దావోస్ పర్యటిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పుల్లో కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు. స్టీల్‌ప్లాంట్ ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగానే రూ.11,440 కోట్లను కేంద్రం ప్రకటించిందని తెలిపారు. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్లాంట్‌ను గట్టెక్కించేది కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ళ సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), రాష్ట్ర తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, గ్రామ టిడిపి అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గ్రామ ప్రముఖులు అడుసుమిల్లి రంగధామరావు, అడుసుమిల్లి రామబ్రహ్మం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, బాపులపాడు మండల టీడీపీ కార్యదర్శి పుట్టా సురేష్, స్థానిక టీడీపీ నాయకులు లంకా నాని, వడ్లమూడి సుబ్బారావు, తాతినేని సృజన్ బాబు, నాగరాజు, కొండేటి వెంకటేశ్వరరావు, కుందేటి చంద్రశేఖర్, మాదాల శ్రీనివాసరావు, నక్కా ప్రసాద్, మండాది రవీంద్ర, కడగల శ్రీనివాసరావు, కారం విజయ్, బొప్పన భాస్కరరావు, యలమర్తి నిఖిల్, సొంగా జయరాజు, షేక్ బాజీ షరీఫ్, కలపాక ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.


# చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : బండారు



రావులపాలెం (చైతన్యరథం): టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలుశాఖల అభివృద్ధి పనులపై అధికారులతో సమావేశం జరిపారు. రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం మండలాల అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు బండారు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా కలిసి జీవించాలి : కందుల దుర్గేష్

నిడదవోలు (చైతన్యరథం): నేటి సమాజంలో అందరూ కులమతాలకు అతీతంగా కలిసి జీవించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేడ్కర్ ముఖచిత్రంతో ముద్రించిన డైరీని ఆయన ఆవిష్కరించారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకు కేవీపీఎస్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి తులసి, సీఐటీయూ నాయకులు జువ్వల రాంబాబు, దయామణి, జనసేన నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, గోపీయాదవ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నిడదవోలు మండలం గోపవరంలో సర్పంచ్ ఆరేపల్లి భాగ్యలక్ష్మి, టీడీపీ నాయకుడు ఆరేపల్లి చిన నంగాలు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు బహు మతుల ప్రదానోత్సవం నిర్వహించారు. దీనికి మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందించారు. యువత చదువుతోపాటు క్రీడల్లోను ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బూరగుపల్లి శేషారావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగల సూర్యారావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ జమిందార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో పంచదార దుర్గా ప్రసాద్, జుజ్జవరపు గోపి, ఆరేపల్లి దుర్గాశ్రీను, కోయి రమేష్, పంచదార చినవెంకన్న, అడ్డగర్ల వెంకటకృష్ణ పాల్గొన్నారు.




# చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించింది

- హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందని, ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారం నిలవడం గర్వకారణంగా ఉందని టీడీపీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. వేలది మంది తెలుగోళ్ళు కలిసి విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుంది. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినకు వెళ్ళి వస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హస్తిన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలని, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు , ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందిన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి


ఆలమూరు (చైతన్యరథం): పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశు సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పశువైద్య శిబిరాల రాష్ట్ర ప్రత్యేక అధికారి కె. రాధాకృష్ణ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ల లో మంగళవారం ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఈదల శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి కె.వెంకట్రావుతో కలిసి రాధాకృష్ణ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఈనెల 21 నుంచి 30 వరకు పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వైద్య సాయం, మందులు పంపిణీ చేయనున్నట్లు రాధాకృష్ణ వివరించారు. పశువులకు సంక్రమించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యుల సలహా మేరకు తగుసూచనలు పాటించి పాడి రైతులు మంచి దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి నాయకుల వల్లే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా



కాకినాడ(చైతన్యరథం): ఉత్తరాంధ్రకే కాకుండా యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారంగా నిలిచిన విశాఖ కర్మాగారం వేలాది మంది తెలుగువారు కలిసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో విరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా అతనిపై ఉన్న కేసులు మాఫీ చేసుకోవడానికి తప్ప రాష్ట్ర అభివృద్ధికి గాని విశాఖ ఉక్కుపై కేంద్రంతో మాట్లాడడానికి గాని ప్రయత్నించలేదని నవీన్ అన్నారు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళి రాష్ట్ర అభివృద్ధికి ఈ ఆరు నెలల కాలంలో సుమారు రూ.3 లక్షల కోట్ల నిధులు సాధించారని అన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేయడం అభినందనీయమన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయడంతో పాటుగా... ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు కూటమి నాయకులు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారని అన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు. అలాగే 75 సంవత్సరాల వయసులో కూడా తమ నాయకుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిసలు పాటుపడడమే కాకుండా దావోస్ వెళ్ళి అంత చలిలో కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానికి కృషి చేస్తున్నందుకు తమకు చాలా గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ పత్రిక సమావేశంలో రామదేవు సీతయ్యదొర, పేరాబత్తుల రాజశేఖర్, పోతుల మోహన్‌రావు, అడబాల ఆంజనేయులు, జీలని తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దార్శనికుని కీర్తికిరీటంలో మరో కలికితురాయి



దావోస్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశ్వనాయకునిగా ఆవిష్కృతం అయ్యే క్రమంలో మరో ముందడుగు పడింది. చంద్రబాబు నాయుడుపై తెలుగులో ప్రచురితం అయిన చంద్రబాబుX.O పుస్తకం తొలిసారిగా జర్మన్, ఫ్రెంచ్ భాషలలోకి అనువాదితం అయింది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరవుతున్న చంద్రబాబు సోమవారం జ్యూరిచ్‌లో యూరోపియన్ తెలుగు దయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని విదేశీ భాషలలోకి అనువాదితం అయిన చంద్రబాబుX.O పుస్తకాలను ఆవిష్కరించారు. ఒక రాజకీయ నాయకునికి సంబంధించిన పుస్తకం విదేశీ భాషలలోకి అనువాదితం కావటం, విదేశీ గడ్డపై ఆవిష్కృతం కావటం ఇదే తొలిసారి. ఆ ఘనత చంద్రబాబుకే దక్కింది. తెలుగుజాతిని ప్రపంచంలోనే శక్తివంతమైనదిగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న చంద్రబాబు మస్తిష్కంలో మెదిలే అనంత భావాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు. తెలుగులో ముద్రితమైన ఈ పుస్తకం ఇప్పటికే దేశ, విదేశాలలో బహుళ ప్రజాదరణ పొందింది. ఇంగ్లీష్, హిందీ భాషలలోనూ అనువాదితమైన ఈ పుస్తకం తాజాగా జర్మన్, ఫ్రెంచ్, భాషలలోకి తర్జుమా కావటం విశేషం. ప్రవాసాంధ్ర ప్రముఖులు డాక్టర్ రవి వేమూరి సహకారంతో రావి రాధాకృష్ణతో పాటు జర్మనీకు చెందిన ఎన్ఆర్ఐ టీడీపీ నాయక బృందం ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ పుస్తకావిష్కరణ ఏర్పాటు చేయటం పట్ల ఎన్ఆర్ఐ తెలుగుదేశం శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నిర్వాహకులను అభినందించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు రాష్ట్రమంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పటికైనా రాష్ట్ర గౌరవాన్ని, హక్కులను కాపాడేది చంద్రబాబే

**●విశాఖ ఉక్కు కర్మాగారానికి పునర్వైభవం తీసుకురావడంలో చంద్రబాబు పాత్ర ఎంతో ఉంది : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్రానికే మణిహారమైన విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవానికి, కేంద్రప్రభుత్వం అందించిన ఆర్థిక ప్యాకేజీ వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదల, కృషి ఎంతో ఉన్నాయని చెప్పడానికి గర్విస్తున్నానని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అన్న నానుడిని శాశ్వతం చేస్తూ, ఆంధ్రులందరూ గర్వంతో ఛాతీ ఉప్పొంగేలా చేసిన ఘనత ప్రజల ప్రభుత్వమైన కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది అనడం ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని తిరిగి నిలబెట్టిన చంద్రబాబు కార్యాచరణపై రాష్ట్రప్రజానీకం నుంచి ప్రశంశల వర్షం కురుస్తోంది. తనపై ఉన్న అవినీతి కేసుల్ని తొలగిస్తే, ఏకంగా రాష్ట్రాన్నే తాకట్టు పెట్టడానికి సిద్ధమైన జగన్మోహన్ రెడ్డి ఎక్కడ... రాష్ట్రమే తన కుటుంబం... రాష్ట్రాభివృద్ధే తన సంకల్పమంటూ అడుగులు వేస్తున్న చంద్రబాబు ఎక్కడా అని ఆంధ్రులతో పాటు ప్రపంచంలోని తెలుగుజాతి మొత్తం ముక్తకంఠంతో నినదిస్తోంది. కేసుల మాఫీ కోసం జగన్ రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టూ తిరిగితే, వైసీపీ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసాన్ని, రాష్ట్ర వినాశనాన్ని సరిచేసేందుకు చంద్రబాబు కేంద్రప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నారు. ఆంధ్రుల హక్కుని జగన్ రెడ్డి తనస్వార్థం కోసం అమ్మకానికి పెడితే, అదే హక్కుని కాపాడేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారనేది ముమ్మాటికీ వాస్తవం. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కుఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత పాలకుల నిర్లక్ష్యం, అత్యాశ కారణంగా మూతపడే స్థితికి చేరింది. ప్లాంట్ పునర్వైభవానికి చేయూత నివ్వాలని కార్మికులు రోడ్డెక్కి, ధర్నాలుచేసినా జగన్ సర్కార్ ఖాతరుచేయలేదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది మొదలు పోలవరం, అమరావతి నిర్మాణాలతో పాటు విశాఖ ఉక్కు కర్మాగారం పునరుజ్జీవంపై దృష్టిపెట్టింది. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ ప్రధాని, కేంద్రమంత్రులకు విశాఖ ఉక్కును ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తులు ఫలించాయి. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గతంలో మాదిరి కార్యకలాపాలు కొనసాగించాలంటే కనీసం రూ.18వేల కోట్ల వరకు సాయం అవసరమని గతంలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్‌లు విన్నవించారు. వారు కోరిన కొద్దిరోజులకే కేంద్రం ఎమర్జన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద, జీఎస్టీ చెల్లింపులకోసం రూ.500 కోట్లు, ముడిసరుకుకు సంబంధించి బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల చెల్లింపునకు రూ.1150 కోట్లు, మొత్తంగా రూ.1650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం అందించింది. ఆ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు మరలా కేంద్రంతో సంప్రదింపులు జరిపిన మీదట తాజాగా కేంద్రప్రభుత్వం ఒకేసారి రూ.11,440కోట్ల ఆర్థిక సాయం ప్రకటించడం నిజంగా అభినందనీయమని పుల్లారావు వ్యాఖ్యానించారు.

# థాంక్యూ పెమ్మసాని సార్... విద్యార్థి కోరిక మేరకు సైకిల్ అందజేత



తెనాలి (చైతన్యరథం): "సార్.. స్కూల్ నుంచి మా ఇల్లు రెండు కిలోమీటర్ల దూరం ఉంది. రోజూ అక్కడి నుంచి రాలేకపోతున్నాను. నాకు ఒక సైకిల్ కొనివ్వండి సార్." అని నోరు తెరిచి అడిగిన విద్యార్థి కోరికను గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. విద్యార్థి కోరిన రెండు రోజుల్లోనే అతనికి సైకిల్ కొని ఇచ్చారు. వివరాల్లోకి వెళితే... తెనాలి మండలం నందివెలుగులోని జడ్పీ హైస్కూల్‌లో నూతన భవనాలను పెమ్మసాని ఇటీవలే ప్రారంభించారు. కార్యక్రమం ముగించుకొని తిరిగి వస్తుండగా అదే స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న చదువుకుంటున్న మందా శరత్‌బాబు అనే విద్యార్థి పెమ్మసాని కారు వద్దకు వచ్చి తాను స్కూలుకు వచ్చేందుకు రోజు ఇబ్బంది పడుతున్నానని, స్కూల్ బ్యాగ్ మోయలేక భుజాలు నెప్పి పడుతున్నాయని వివరిస్తూ సదరు విద్యార్థి పెమ్మసానికి తన సమస్యను వివరించాడు. సమస్యను సావధానంగా అడిగి తెలుసుకున్న పెమ్మసాని స్పందిస్తూ.. "నువ్వు బాగా చదువుకుంటానని మాట ఇస్తే సైకిల్ కొనిస్తాను. అని చెప్పిన రెండు రోజుల్లోనే ఆ కుర్రాడి ఇంటికి ఒక నూతన సైకిల్‌ను కొనిఇచ్చారు. శరత్ బాబుకు సైకిల్ అందజేసిన తర్వాత ఢిల్లీలో ఉన్న పెమ్మసాని వీడియో కాల్ ద్వారా ఆ కుర్రాడితో ఫోన్లో మాట్లాడారు. కేంద్ర మంత్రితో ఫోన్లో మాట్లాడుతూ సదరు విద్యార్థి ధన్యవాదాలు తెలియజేస్తూనే, ఆనంద భాష్పాలతో తన ఆనందాన్ని వ్యక్తపరిచాడు. ఎన్నో ఏళ్లుగా తాను తన మామయ్యను, తల్లిని సైకిల్ కొనిమని అడుగుతున్నానని, అయితే తమకున్న ఆర్థిక ఇబ్బంది కారణంగా కొనుక్కోలేకపోయారని తెలిపాడు.

# విశాఖ ఉక్కు రాష్ట్రానికే కాదు యావత్ ఏపీకే మణిహారం



తిరువూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితోనే విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా లభించిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రకే కాకుండా యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమన్నారు. వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తుందన్నారు. నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండి, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని సీఎంగా జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్ళేవాడు. నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు హస్తినాకు వెళ్ళిన ప్రతీసారి రాష్ట్రానికి నిధులు తీసుకొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కూమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థికసాయం అందించింది. నేడు స్టీల్ ప్లాంట్ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక హజరత్ కాలే మస్తాన్ బాబా దర్గా

**●గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): నగరంలో మతసామరస్యంకు ప్రతీకగా హజరత్ కాలే మస్తాన్ బాబా దర్గా నిలుస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం జిటి రోడ్డులో హజరత్ కాలే మస్తాన్ బాబా దర్గాలో జరుగుతున్న ఉరుసు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవికు దర్గా నిర్వాహకులు, ఫకీర్లు మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బాబాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత పెద్దలు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్నో దశాబ్దాలుగా సంప్రదాయబద్ధంగా ఈ ఉరుసు ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారని,ఈ ఉత్సవాల్లో ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొని, బాబా ఆశిస్సులు తీసుకుంటున్నారని,ఈ రోజు 133వ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొనటం తన అదృష్టం అని,మస్తాన్ బాబా ఉరుసు జరిగే రోజులలో ప్రతి రోజు వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న దర్గా ధర్మకర్త రావి రామ్మోహనరావును మరియు ఇతర నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఆరుతడి పంటలను రక్షించాలి

**● సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ**



విజయవాడ (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్‌కు సరిపడా నీటిని విడుదల చేయించి ఆరుతడి పంటలను రక్షించాలని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్‌లు పామర్తి శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి రాజేష్ ఇతర కార్యవర్గ సభ్యులు హైదరాబాద్ జలసౌధలోని కె.ఆర్.ఎం.బి కార్యాలయంలో కె.ఆర్.ఎం.బి ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించారు. ఇదే విషయమై మంగళవారం ఉదయం బాపులపాడు మండలం, రంగన్నగూడెంలోని సాగునీటి సంఘాల సమాఖ్య క్యాంపు కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్‌కు డిసెంబరు, జనవరి మాసాలకు 12 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కె.ఆర్.ఎం.బి డిసెంబరు 5న ఉత్తర్వులు ఇచ్చినప్పటికి పైన ఉన్న తెలంగాణ ప్రభుత్వం అరకొరగా ఆంధ్రప్రదేశ్ బోర్డర్‌కు కేవలం సరాసరి 500 క్యుసెక్కులు నీటిని మాత్రమే విడుదల చేసి నేటి వరకు 2.9 టి.ఎం.సి.లు నీరు మాత్రమే ఇచ్చిందని ప్రస్తుతం 3వ జోన్ లో గన్నవరం, నూజివీడు, తిరువూరు, మైలవరం, నందిగామ, దెందులూరు నియోజక వర్గాలలో 2.11 లక్షల ఎకరాల ఆయకట్టులో మామిడి, పొగాకు, జొన్న, పత్తి, మిర్చి, మినుము, పెసర, మొక్కజొన్న తదితర ఆరుతడి పంటలను రైతులు సాగుచేసి ఉన్నారని ఈనెలలోనే ఆంధ్రప్రదేశ్ బోర్డర్‌కు 1,700 క్యుసెక్కులు నిరాటంకంగా సాగర్ నీటిని తెలంగాణ ప్రభుత్వంనుంచి విడుదల చేయించి సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించాలని కె.ఆర్.ఎం.బి ఛైర్మన్ అతుల్ జైన్ దృష్టికి తీసుకువచ్చినట్లు 'ఆళ్ళ' తెలిపారు. ఈ వినతిపత్రం సమర్పించినవారిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు యార్లగడ్డ రవిబాబు, దేవినేని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీకి రికార్డుస్థాయిలో ఆదాయం

విజయవాడ (చైతన్యరథం): సంక్రాంతి సీజన్లో ఏపీఎస్ ఆర్టీసీకి రికార్డు స్థాయిలో ఆదాయం లభించిందని అధికారులు తెలిపారు. జనవరి 8 నుంచి 20 వరకు ఆర్టీసీ 9,097 ప్రత్యేక బస్సులు నడిపింది. ఈనెల 20న ప్రయాణికుల ద్వారా ఒకే రోజు రూ.23.71 కోట్ల ఆదాయంతో ఆర్టీసీ రికార్డు నెలకొల్పింది. మూడు రోజులపాటు రోజుకు రూ.20 కోట్లు చొప్పున ఆదాయం ఆర్జించినట్టు సంస్థ తెలిపింది. ఇలా ఆదాయం రావడం తొలిసారి అని సంస్థ పేర్కొంది. సంక్రాంతి సీజన్ మొత్తంలో కేవలం ప్రత్యేక బస్సుల ద్వారానే రూ. 21.11 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ వెల్లడించింది. పండుగ సీజన్‌లో మొత్తం 7200 బస్సులు నడపాలని ముందుగా నిర్ణయించిన ఆర్టీసీ... ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా 9097 ప్రత్యేక బస్సులు నడిపింది.

# ఆర్థిక ప్యాకేజీతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం

- రూ.11వేల 440 కోట్ల ఆర్థికసాయం ప్రకటించిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు
- చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి ఫలించింది
- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు 11వేల 440 కోట్ల ఆర్థిక ప్యాకేజీతో పూర్వ వైభవం రానుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు 11వేల 440 కోట్ల ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ ఉక్కుకు కేంద్రం ఆర్థిక ప్యాకేజి సాధించిన నేపథ్యంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కీలకమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ కేంద్రం ప్రకటించిన ఆర్థిక ప్యాకేజ్‌తో తిరిగి పుంజుకొని పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ యాజమాన్యం, కార్మికుల సమష్టి కృషితో నష్టాలను అధిగమించి లాభాల బాట పట్టాలని ఆయన ఆకాంక్షించారు. కొన ఊపిరితో వున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఊపిరి పోసేలా 11వేల 440 కోట్ల రివైవల్ ప్యాకేజీ సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషిని ఎంపి వేమిరెడ్డి ప్రశంసించారు. గత ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రయివేట్‌పరం చేయాలని ప్రయత్నిస్తే విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తెచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేసిందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## ఏపీకి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారం: చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

చిత్తూరు (చైతన్యరథం): విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెలుగోళ్లు వీరోచితంగా కలిసి పోరాడి, ఎన్నో త్యాగాలు చేసి సాధించు సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్రప్రదేశ్ కు మణిహారమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా సాధ్యమైందన్నారు. విశాఖ ఉక్కు ప్లాంటును పునరుజ్జీవింపజేయడానికి ఎన్ డిఏ సర్కార్ సహకరిస్తుందని ఆయన అన్నారు. కలకత్తాలో జరిగిన కెమికల్ అండ్ పర్టిలైజర్ స్టాండింగ్ కమిటీ సమావేశానికి హాజరైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు నడుంబిగించి, ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖపట్నం సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన తెలియజేశారు.





## చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే దగుమాటి

కావలి (చైతన్యరథం): ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో భరోసా లభించిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేయడం ఆనందంగా ఉందని మంగళవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్రరాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని, వేలాదిమంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్నివిధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్ చెప్తునే ఉందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏవిధంగా పరిరక్షించాలని చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. స్టీల్ ప్లాంటు సంక్షోభం నుంచి బయట పడేందుకు నేడు చంద్రబాబు చేసిన కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు. 1994 లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే, దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా, ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నించిందన్నారు. అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు చేసిన పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని వాజీపేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్విటీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎస్ఆర్ కు వెళ్ళకుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్సల్టెంట్‌ను కూడా ఏర్పాటు చేశారన్నారు. ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది, నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ ను గట్టెక్కించింది చంద్రబాబు అని, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన తెలిపారు.

## ఇది కూటమి అధినేతల సమష్టి కృషి: కురుగొండ్ల

వెంకటగిరి (చైతన్యరథం) : స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కురుగొండ్ల



రామకృష్ణ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం కేంద్రం నుంచి 11,440 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేసి వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణ కాకుండా నిలబెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారన్నారు. దీని వల్ల చాలా మంది ఉద్యోగ అవకాశాలు కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, డక్కిలి మండల అధ్యక్షులు, డక్కిలి మాజీ జడ్పీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకురాలు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సంకల్పంతో విశాఖ ఉక్కుకు ఊపిరి: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం) : ఆర్థిక సంక్షోభంలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను 11వేల 440 కోట్ల ఆర్థిక సహాయం సాధించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యావాదాలు తెలియజేశారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని చంద్రబాబు చేసిన కృషిని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ నిర్వాకంతో విశాఖ ఉక్కు పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. కూటమి ప్రభుత్వం సమష్టి కృషితో విశాఖ ఉక్కు పరిరక్షణ సాధ్యమైందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు పూర్తి సామర్థ్యంతో పని చేస్తే రాష్ట వ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. నష్టాల బారిన పడ్డ స్టీల్ ప్లాంటును విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులసమష్టి కృషితో లాభాల దిశగా నడిపించాలని ఆకాంక్షించారు. స్టీల్‌ప్లాంట్ ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారీ ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విశాఖ స్టీల్‌కు ఈ దుర్గతి పట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సందర్భంగా విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం తెస్తానని యిచ్చిన హామీ మేరకు 11వేల 440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ సాధించి మాట నిలబెట్టుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడును ఆమె కొనియాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కానుందన్న ప్రచారాలను తిప్పి కొడుతూ భారీ ఆర్థిక ప్యాకేజి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.



# వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

- సామాజిక ఆరోగ్య కేంద్రంగా ముత్తుకూరు పీహెచ్‌సీ
- ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల సమగ్రాభివద్ధే లక్ష్యం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ముత్తుకూరు, (చైతన్యరథం): వైద్య సేవల కోసం పేదలు వినియోగించుకునే పీహెచ్‌సీలు. సీహెచ్‌సీలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. ముత్తుకూరులో రూ.50 లక్షలతో నిర్మించిన అదనపు భవనాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాతతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరులో డయాలసిస్ సేవలు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. త్వరలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభిస్తామన్నారు. వెంకటాచలం, పొదలకూరు సీహెచ్.సీలకు త్వరలో జెనరేటర్లు, ఫ్రీజర్లు, వాషింగ్ మెషీన్లు, ఆర్వో ప్లాంట్లు, కంప్యూటర్లు తదితర సామగ్రి అందజేస్తున్నామన్నారు. పీహెచ్‌సీలకు కూడా ఆర్వో ప్లాంట్లు, ఇతర సామగ్రి కలిపి రూ.1.90 కోట్ల విలువైన వస్తువులను త్వరలోనే సెంబ్ కార్ప్ కంపెనీ అందజేస్తుందన్నారు. ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్ గ్రేడ్ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలను అందుబాటులోకి తేవాలని చూస్తున్నామన్నారు. స్థానికంగా ఉండే ప్రజలతో పాటు పారిశ్రామికీకరణ నేపథ్యంలో ఈ ప్రాంతానికి వేలాదిగా ప్రజలు వస్తున్న నేపథ్యంలో ముత్తుకూరులో సీహెచ్‌సీ తప్పనిసరి అని భావిస్తున్నామన్నారు. ప్రసవాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేయించుకునేలా గర్భిణులను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు ఏ అవసరం వచ్చినా సమకూర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.







23న మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలకు

# భారీగా ఏర్పాట్లు

- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం) : మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థినులకు మంగళవారం 2,280 నోట్ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా విద్యారినులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థినులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం జనవరి 23వ తేదీన ఈ నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయాల్సి ఉందన్నారు. అయితే అదే రోజు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని ఇంటి వద్ద ఏర్పాటు చేశామని అందువలన ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టవలసి వచ్చిందని అన్నారు. ఈ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని కానీ అందరి కృషితో విద్యా సదుపాయాలు మెరుగు చేస్తామని ప్రతి విద్యార్థి, విద్యారినులు చిన్న వయసు నుంచి ఉన్నత లక్ష్యం ఎంచుకోవాలని నిత్యం కష్టపడి ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి, నిరుద్యోగి, వ్యాపారవేత్త, రైతు, రైతు కూలీ కూతురైనా కొడుకయినా కష్టపడితేనే ఫలితాలు వస్తాయని తద్వారా ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలా కష్టపడి చదివి ఐఏఎస్,ఐపీస్, గ్రూప్ వన్ ఆఫీసర్లు ఈ ప్రాంతం నుంచి తయారు కావాలని దానికి తగ్గట్టుగా తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం లోకేష్ పుట్టినరోజుకి ఈ స్కూల్లో ఏదో కార్యక్రమం చేపడతామని 23న జరిగే లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు స్కూల్ మెనూలో అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మండిపల్లి చొరవతో

# ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారం

రాయచోటి, (చైతన్యరథం) : రాయచోటి టౌన్‌లో బంగ్లా సర్కిల్, ఠాణా సర్కిల్‌లో ఆటో డ్రైవర్లు ఆటోలు నిలుపుకునే ఆటో స్టాండ్ విషయం గురించి సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు ఈ సమస్యను టీడీపీ యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకొని రావడంతో లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించి తగిన పరిష్కారం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

- తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్

తిరుపతి, (చైతన్యరథం) : ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిన విశాఖ స్టీల్ ప్లాంటును కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేయడం శుభపరిణామమని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలని, పరిశ్రమ ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారని అన్నారు. స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్ల రూపాయలు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్న ఉక్కు పరిశ్రమను కాపాడడం, ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించడం చంద్రబాబు వల్లేనని అన్నారు. తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వినే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, తిరుపతి కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమార్ టీఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ కరాటి చంద్ర, అధికార ప్రతినిధి ఊట్ల సురేందర్ నాయుడు, వాణిజ్య విభాగ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, సెక్రటరీ రాజయ్య, చిత్తూరు రవిశంకర్ యాదవ్, చెంగయ్య, గిరి తదితరులు పాల్గొన్నారు.






# నాన్న మాదిరే నేనూ సేవ చేస్తా

- ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే బొజ్జల హామీ

శ్రీకాళహస్తి, (చైతన్యరథం) : పట్టణంలోని ఈదులగుంట ముస్లిం ఈద్గాను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ముస్లిం మత పెద్దల కోరిక మేరకు ఎటువంటి సౌకర్యాలు ఇక్కడ ఏర్పాటు చేయాలని ఆరా తీశారు. గత ప్రభుత్వంలో ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని షాదీ మహల్ శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి వచ్చిందని వాపోయారు. షాదీ మహల్ మరమ్మత్తులు, ఈద్గా శుభ్రత కోసం మరిన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముస్లింల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. మసీదులో ఉండే మౌజన్ ఇమామ్‌లకు జీతభత్యాలు ఏర్పాటు చేసారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు షాదీ మహల్లో మరమ్మతులకు నిధులు కేటాయించారన్నారు. పంచాయతీ రాజ్, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి మైనారిటీ సోదరులకు సౌకర్యాలు ఏర్పాటు మీద 2 రోజులలో ఎస్టిమేట్స్ సిద్ధం చేయమని చెప్పారు. తన తండ్రి గోపాలకృష్ణ మాదిరిగానే తాను కూడా ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. జనాభా పెరుగుదల దృష్ట్యా కాంపౌండ్ వాల్సు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు మాట్లాడుతు గత ప్రభుత్వ వైసీపీ ఎమ్మెల్యే ముస్లిం మైనారిటీ నాయకులకు గెలిచిన వెంటనే షాదీ మహల్ కట్టిస్తాం, ఏసీలు పెట్టిస్తాం అని పనికిమాలిన మాటలు చెబుతూ ఐదు సంవత్సరాలు కాలం గడిపేశారని విమర్శించారు కానీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన ఆరు నెలల్లోనే ఈద్గాకు రావడం 50 నుంచి 60 లక్షల వరకు ఖర్చు చేసి మేం అడిగిన వన్నీ చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు మైనారిటీలకు అండగా ఉంటుందని ఇదే ఉదాహరణ అని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు,రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, పెద్ద మసీద్ ముత్తు వల్లి, అక్రమ్, కాజి, మున్నా, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షఫీ, ఉమేష్ రావు మోర్, ఖాదర్ బాషా, జిలాని భాష, మస్తాన్, బషీర్, ఖలీల్ భాష, అస్మత్, కరీం,%ఎం% మస్తాన్,మీర్జా,ఖాదర్ వల్లి,మీర్జా, ముజీబ్, సాజిద్, మహబూబ్ భాష,ఆరిఫ్, జహంగీర్ భాష, చాన్ భాష, నయీమ్, అల్లా బకాష్, గదిపకుల గోపీనాథ్, నేమల్లురు బుజ్జీ, కిట్టు, లోకేష్, సుధాకర్, తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కుకు ఊపిరి

◆రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టీకరణ



రాప్తాడు (చైతన్యరథం): విశాఖ ఉక్కు పరిశ్రమను 2002లో నష్టాల నుంచి కాపాడింది.. నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ... విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకుండా ఆపడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఈ పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తుంటే గత ప్రభుత్వంలో జగన్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు. పైగా తన కేసుల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు కూడా జగన్ వెనుకాడలేదన్నారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ముఖ్యమంత్రి చంద్రబాబు సాధించారన్నారు. కేవలం విశాఖ ఉక్కు పరిరక్షణే కాదు.. రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వలననే సాధ్యమవుతోందని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు.

# విశాఖ ఉక్కును ఆదుకున్నది చంద్రబాబే

◆మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు స్పష్టీకరణ



మడకశిర (చైతన్యరథం): విశాఖ స్టీల్ ప్లాంట్ కష్టాల్లో ఉన్న ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబే ఆదుకుంటున్నారని మడకశిర శాసనసభ్యుడు ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిరలోని ఆర్ అండ్ బి భవన్‌లో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని తెలుగు ప్రజలు ఆత్మార్పణ చేసి సాధించుకున్నారని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ 1998-2000 మధ్య కాలంలో నష్టాల్లోకి వెళ్లి మనుగడ కష్టతరమైన సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వంతో, ప్రధాని వాజ్ పేయ్‌ని ఒప్పించి విశాఖ స్టీల్ ప్లాంటుకు రూ.1,350కోట్లు తీసుకొచ్చి ఆదుకున్నారని తెలిపారు. స్టీల్ ప్లాంటు కార్మికులు, నిర్వాసితులు, ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు చేసిన పోరాటాల ఫలితంగా స్టీల్ ప్లాంటు నేడు సజీవంగా ఉందన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంటు కార్మికులకు, నిర్వాసితులకు, యాజమాన్యానికి ప్లాంటును ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీలో భాగంగానే నేడు కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంటును ఆదుకునేందుకు ప్రధాని మోదీని ఒప్పించి రూ.11,440కోట్లు తెచ్చి స్టీల్ ప్లాంటుకు ఊపిరిపోశారని తెలిపారు.

# చంద్రబాబు కృషితో ఉక్కుకు ఆర్థిక భరోసా

◆ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి స్పష్టీకరణ



ఎమ్మిగనూరు (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారమని, వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవింపజేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకర్లతో బీవీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హస్తిన పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం గుడ్ న్యూస్ చెబుతోందన్నారు. నేడు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోదముద్ర వేసిందన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ముకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తే విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందన్నారు. నేడు స్టీల్ ప్లాంటును సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమన్నారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంటును గట్టెక్కించింది చంద్రబాబేనని అన్నారు. తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని బీవీ స్పష్టం చేశారు.

## చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కు పరిశ్రమకు నిధులు

◆మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి స్పష్టీకరణ

మంత్రాలయం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కృషితోనే సంక్షోభంలో ఉన్న ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రాలయంలోని టీడీపీ ఇన్‌చార్జ్ కార్యాలయంలో రాఘవేంద్రరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారమని అన్నారు. వేలాదిమంది తెలుగోళ్ళు కలిసి పోరాటాలు, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు సంక్షోభం నుండి గట్టెక్కించడానికి కృషి చేశారని కొనియాడారు.



ప్రతి సంవత్సరం 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ ప్లాంట్‌ను గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు.

ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని 2002లోనే అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. అప్పుడు స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది చంద్రబాబేనని, నేడు తీవ్ర సంక్షోభంలో నుంచి గట్టెక్కించింది కూడా చంద్రబాబేనని రాఘవేంద్రరెడ్డి అన్నారు.



# ఇస్తిమాకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

◆అధికారులకు మంత్రి సవిత ఆదేశం

పెనుకొండ (చైతన్యరథం): వచ్చే నెల 5,6 తేదీలలో జరిగే ఇస్తిమాకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముస్లింలు, అధికారులతో మంత్రి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వచ్చే నెల 5,6 తేదీలలో జరిగే ఇస్తిమాకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇస్తామాకు వచ్చే ముస్లింలకు ఇబ్బందులు లేకుండా నీటి వసతి, శానిటేషన్, విద్యుత్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు.



# రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డి

◆అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధ్వజం

అనంతపురం (చైతన్యరథం): గత ఐదేళ్లలో తన కేసులు కొట్టివేయించుకునేందుకు జగన్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే బండారు శ్రావణితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. విశాఖపట్టణాన్ని రాజధాని చేస్తానంటూ జగన్ ఆ ప్రాంతాన్ని సర్వనాశనం చేశాడన్నారు. తన విలాసాల కోసం ప్రజల డబ్బుతో ఒక భారీ భవనాన్ని నిర్మించుకున్నాడని మండిపడ్డారు. తన కేసులను మాఫీ చేయించుకునేందుకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు జగన్ సిద్ధం అయ్యాడన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల లోపే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బ్రేక్ వేశారన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి ప్రైవేటీకరణను ఆపడమే కాకుండా 11,440 కోట్ల ప్యాకేజీని కూడా తీసుకొచ్చారని దగ్గుపాటి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ఐటీ, ఫార్మా కంపెనీలు రాష్ట్రంలో స్థాపనకు ముందుకు వచ్చాయన్నారు. ప్రస్తుతం దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషితో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.



పుట్టపర్తిలో డిజిపి ద్వారకాతిరుమలరావుకు ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, డీఐజీ షిమోషి, ఎస్పీ రత్నా



ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్న డీజీపీ ద్వారకాతిరుమలరావుకు బాబా చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం



# హిందూపురం పార్లమెంట్ పరిధిలో సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు

### ◆హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి స్పష్టీకరణ

హిందూపురం (చైతన్యరథం): హిందూపురం పార్లమెంట్ పరిధిలో భారత్ ఎలక్ట్రానిక్స్ సీఎస్ఆర్ నిధులతో వచ్చే ఏప్రిల్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి సుముఖత వ్యక్తం చేసిందని హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి తెలిపారు. భారత్ ఎలక్ట్రానిక్స్ చైర్మన్, హ్యూమన్ రిసోర్స్ డైరెక్టర్ ఎన్ విక్రమన్‌తో బెంగళూరులోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బీకే పార్థసారధి భేటీ అయ్యారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో సీఎస్ఆర్ నిధులతో చేయవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయనతో చర్చించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన వచ్చే ఏప్రిల్ నుంచి పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారన్నారు. 2014లో ఆనాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా కేంద్ర, రక్షణ శాఖ మంత్రిగా ఉన్న మనోహర్ పార్రీకర్ ఆధ్వర్యంలో భారత్ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి శంకుస్థాపన జరిగిందన్నారు. ప్రస్తుతం కంపెనీలో జరుగుతున్న అభివృద్ధి, కంపెనీ విస్తరణ పనుల గురించి వారు చర్చించారు. వచ్చే ఏప్రిల్ నుంచి కంపెనీ అందుబాటులోకి రానుండగా దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 2వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కంపెనీ ప్రతినిధులకు పార్లమెంట్ సభ్యుడు పార్థసారధి కృతజ్ఞతలు తెలియజేశారు.




# ధర్మవరం అభివృద్ధే లక్ష్యం

### ◆టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ స్పష్టీకరణ

### ◆లోనికోట నుంచి భారీగా టీడీపీలో చేరికలు

ధర్మవరం (చైతన్యరథం): ధర్మవరం నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని, ఇక నుంచి ధర్మవరం ప్రాంతానికి ఇతర ప్రాంతాల నుంచి వలసలు వచ్చేలా చేద్దామని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పట్టణంలోని లోనికోట ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకుడు అమర్‌తో పాటు 50 కుటుంబాల వారు మంగళవారం పరిటాల శ్రీరామ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీరామ్, అమర్‌తో పాటు 50 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేను ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు లోనికోట వాసులు మేమున్నామంటూ ధైర్యం ఇచ్చి.. ముందుకు నడిపించారని దానిని ఎప్పటికీ మరువబోనన్నారు. ధర్మవరం ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది గతంలోనే చాలామంది నా దృష్టికి తీసుకువచ్చారని వీటిని పరిష్కరించే దిశగా ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తోందని శ్రీరామ్ అన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇంకా కొన్ని అందడం లేదని చాలామంది చెబుతున్నారని.. అయితే రాష్ట్రాన్ని దారుణమైన పరిస్థితుల నుంచి గట్టెక్కించే విధంగా చంద్రబాబు ముందుకు వెళుతున్నారని అన్నారు. ముందు రాష్ట్రం కుదుటపడ్డాక ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని శ్రీరామ్ అన్నారు. ధర్మవరం ప్రాంతంలో చాలామంది మహిళలకు ఉపాధి లేదని.. ఇక్కడ వారి కోసం ప్రత్యేకంగా స్టిచ్చింగ్ యూనిట్స్‌ను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మరోవైపు చాలామంది యువత చేనేత రంగంలో సరైన గిట్టుబాటు ధరలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని.. వీటి నివారణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మవరంలో కొత్తగా ఏమీ ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని ఇక్కడ చేనేత పరిశ్రమను కాపాడితే... ఇతర ప్రాంతాల వారు కూడా ఇక్కడికే వచ్చే బతికే పరిస్థితి ఉంటుందన్నారు. మహిళలు, యువతకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మరోవైపు ధర్మవరం పట్టణవాసులు పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ముందుగా మన ఇంటి నుంచే పరిశుభ్రత ప్రారంభం కావాలన్నారు. చెత్తను ఎక్కడ బడితే అక్కడ వేయవద్దని పరిటాల శ్రీరామ్ సూచించారు. అయితే చాలా చోట్ల చెత్త వాహనాలు రావడం లేదని శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లగా.. తానే సొంతంగా 100 డస్ట్ బిన్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ ధర్మవరం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

# లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి చర్యలు

### ◆వంద ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు శ్రీకారం

### ◆మడకశిర రైతులకు అండగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర (చైతన్యరథం): రైతులు వ్యవసాయం కోసం ఎదుర్కొంటున్న కరెంటు లోఓల్టేజీల సమస్యల పరిష్కారానికి మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు చర్యలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామితో కలిసి మడకశిరలో ట్రాన్స్‌ఫార్మర్ల అందజేత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రైతులు కరెంటు ఓల్టేజీల సమస్యల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న ఎం.ఎస్.రాజు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల అందజేసే కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ వ్యవసాయం చేయడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతుల పొలాల్లో తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్లను బిగించేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ఐదేళ్లలో



జగన్ రెడ్డి సర్కారు రైతులకు మౌలిక సదుపాయాలు అందించకుండా రైతులను అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయడంతో పాటు, రైతుల ఖాతాలో 48 గంటల్లోపు ధాన్యం డబ్బులు వేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# గిరిజనుల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం

### ◆ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టీకరణ

పుట్టపర్తి (చైతన్యరథం): గిరిజనుల అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలోని నార్సింపల్లి తండాలో మారెమ్మ దేవాలయం వద్ద నూతన బోరుతో పాటు గ్రామంలో ప్రజల విరాళంతో నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుసేన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నార్సింపల్లి , నార్సింపల్లి తండా ప్రజలంటే పల్లె కుటుంబానికి ఎనలేని అభిమానం అన్నారు. 2014 నుంచి 2019 లో అప్పటి మంత్రిగా పనిచేసిన మా మావయ్య పల్లె రఘునాథ్ రెడ్డి 50 ఏళ్లుగా సాగుచేసుకొంటూ పట్టాలు లేని నార్సింపల్లి తాండలో ఉన్న సుమారు 251 మంది గిరిజన రైతులకు శాశ్వత సాగు పట్టాలు అందించిన చరిత్ర పల్లె కుటుంబానికి దక్కుతుందన్నారు. నార్సింపల్లి తండా నుంచి యర్రంపల్ , కొత్తకోట మీదుగా ముదిగుబ్బ జాతీయ రహదారి వరకు నూతన రోడ్డు ఏర్పాటు చేయాలని గిరిజనుల సమస్యల కోసం అసెంబ్లీలో తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లినట్లు ప్రస్తావించారు. ఇంకా సాగులో ఉండీ పట్టాలు లేని గిరిజన గ్రామాల రైతులకు శాశ్వత సాగు పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా గిరిజనుల కష్టసుఖాల్లో తను ఎల్లప్పుడూ అండగా ఉండి పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. నార్సింపల్లి పంచాయతీలో ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలో తాను గతంలో ఎన్నోసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా తండాలో పల్లె నిద్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజనులు అంటే నాకు ప్రత్యేక గౌరవం , అభిమానం అన్నారు. వారి కోసం పల్లె కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు మారెమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. అక్కడే నూతన బోరు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నార్సింపల్లి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆంజనేయ ప్రసాద్, బాలాజీ నాయక్ , మోహన్ నాయక్, సర్పంచ్ కృష్ణబాయి, ఎంఈఓలు గోపాల్ నాయక్, సుధాకర్ నాయక్, వెంకటరమణ నాయక్ , జమునాబాయి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

### ◆మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు స్పష్టీకరణ

మడకశిర (చైతన్యరథం): అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడిన పేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటున్నదని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిర ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు 16 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల 66 వేల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే అందించారు. తమను కష్టకాలంలో ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. గత ఐదేళ్లలో సీఎంఆర్‌ఎఫ్ అనే పదాన్ని పేదవాడికి దూరం చేశారని అన్నారు. పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సిన దుస్థితిని జగన్ రెడ్డి ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం దూది, సూది కూడా లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదవారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు సీఎంఆర్‌ఎఫ్‌ను కూడా సకాలంలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, ఆగిలి జడ్పీటీసీ ఉమేష్, 5 మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గరియాబంద్‌లో గర్జించిన గన్‌లు

### 20 మంది మావోయిస్టుల మృతి
### భారీగా ఆయుధాల స్వాధీనం




ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని గరియాబంద్ తుపాకుల మోతతో దద్దరిల్లింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకర పోరు సాగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. జిల్లాలోని కుల్హాడి ఘాట్‌లోని అటవీ ప్రాంతాన్ని వెయ్యి మందికి పైగా భద్రతా బలగాలు అన్ని వైపులా చుట్టుముట్టాయి. అటవీ ప్రాంతంలో 60 మందికి పైగా మావోయిస్టులు అక్కడ దాక్కున్నట్లు సమాచారం తెలియడంతో బలగాలు ఆపరేషన్ నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌లో ఓ జవాన్ గాయపడ్డాడు. గాయపడ్డ జవాన్‌ను విమానంలో రాయ్‌పూర్‌కు తరలించారు. ఇప్పటి వరకు 16 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్‌పూర్ జోన్ ఐజీ అమ్రేష్ మిశ్రా తెలిపారు.

సంఘటనా స్థలంలో ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ తదితర ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ జరుగుతోందన్నారు. మెయిన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుల్హాడి ఘాట్ ప్రాంతంలో ఆదివారం రాత్రి నుంచి భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోంది.. ఇందులో పలువురు ప్రాణాలు కోల్పోయినట్లుగా సమాచారం అందిందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

డబుల్ ఇంజిన్ సర్కారులో 2026 నాటికి ఛత్తీస్‌గఢ్ నక్సలిజం నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో తలపై కోటి రివార్డు ఉన్న జైరామ్ అలియాస్ చలపతి కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆయన కేంద్ర కమిటీ సభ్యుడిగా పని చేస్తున్నట్లు సమాచారం. అలాగే, సీనియర్ మావోయిస్టు సైతం మృతి చెందినట్లు తెలుస్తున్నది. ఇక గరియాబంద్ ఆపరేషన్‌లో గ్రూప్ ఈ30, కోబ్రా 207, సీఆర్పీఎఫ్ 65, 211 బెటాలియన్, ఎస్ఓసీ నువాపాడా సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా దళాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి మూడు, ఛత్తీస్‌గఢ్ పోలీస్ విభాగానికి చెందిన రెండు, సీఆర్పీఎఫ్‌కు చెందిన ఐదు బృందాలు పాల్గొన్నాయి.

## నక్సల్స్ రహిత భారత్ లక్ష్యం: అమిత్ షా



న్యూఢిల్లీ: ఛత్తీస్‌ఘడ్‌లోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఆ మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. ఈ ఘటనపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజానికి గట్టి ఎదురుదెబ్బ తగిలిందన్నారు. నక్సల్స్ రహిత భారత్ దిశగా కీలక అడుగు పడిందన్నారు. మన భద్రతా దళాలకు ఇది గొప్ప విజయమన్నారు. ఒడిశా–చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో సీఆర్పీఎఫ్, ఎస్ఓజీ ఒడిశా, చత్తీస్‌ఘడ్ పోలీసులు 20 మంది మావోయిస్టులను జాయింట్ ఆపరేషన్ ద్వారా మట్టుబెట్టారని, నక్సల్ రహిత్ భారత్ లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌తో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నట్లు కేంద్ర మంత్రి షా పేర్కొన్నారు.

సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు జయరాం అలియస్ చలపతిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన మావోయిస్టుల మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు.

చత్తీస్‌ఘడ్ సీఎం విష్ణు దేవ్ సాయి భద్రతా దళాలను ప్రశంసించారు. 2026 మార్చి నాటికి చత్తీస్‌ఘడ్ నుంచి నక్సలిజాన్ని తరిమివేయనున్నట్లు చెప్పారు. సైనికుల సాధించిన విజయం అద్భుతమని, వారి సాహసానికి సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ఏడాది చత్తీస్‌ఘడ్‌లో 40 మంది మావోయిస్టులు మృతి చెందారు. గత ఏడాది చత్తీస్‌ఘడ్‌లోని భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది మావోయిస్టులను హతమార్చాయి.

### ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం ఘటన

## మృతురాలి శరీరంపై మహిళ డీఎన్ఏ లభ్యం



కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సోమవారం న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా సెంట్రల్ ఫోరెన్సిక్ లాబొరేటరీ కోర్టుకు సమర్పించిన రిపోర్టులోని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మృతురాలి శరీరంపై ఓ మహిళ డీఎన్ఏ లభించినట్లు అందులో పేర్కొంది.

జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో దోషిగా తేలిన సంజయ్ రాయ్ డీఎన్ఏ 100 శాతం మృతురాలి శరీరంపై కనుగొన్నారు. అదేవిధంగా అతికొద్ది స్థాయిలో ఓ మహిళ డీఎన్ఏ సైతం బయటపడింది. అయితే, అది పొరపాటున ఈ డీఎన్ఏతో కలిసిందా లేక సదరు మహిళ కూడా నేరంలో భాగమైందా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది.

విచారణలో భాగంగా జూనియర్ వైద్యురాలి శవపరీక్ష వీడియోను పరిశీలించిన న్యాయమూర్తి.. "పోస్టుమార్టం కోసం ఉపయోగించిన వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజ్ చేయలేదని ఈ వీడియోను చూస్తే అర్థమవుతోంది. తగిన సదుపాయాలు లేని కారణంగా వైద్య సిబ్బంది తగిన ప్రొటోకాల్ పాటించలేదని తెలుస్తోంది. కానీ తప్పనిసరి పరిస్థితిలో వారు ఈ విధుల్ని నిర్వర్తించడం మినహా మరో మార్గం లేదు" అని వ్యాఖ్యానించారు.

ఈ నేరంలో మరికొందరి ప్రమేయం ఉందని జూనియర్ వైద్యురాలి తండ్రి గతంలో ఆరోపణలు చేశారు. తమ కూతురి గొంతుపై గాయాలున్నా స్వాబ్ సేకరించ లేదని.. కేసు ఛేదించడానికి సీబీఐ ఎక్కువగా ప్రయత్నించడం లేదన్నారు. ఈ ఘటనలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా డీఎన్ఏ రిపోర్టులో వెల్లడైందని అధికారులు తనకు తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

కాగా.. గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూంలో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసుకు సంబంధించి ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. శిక్ష ఖరారు చేయడానికి ముందు.. తాను ఏ నేరం చేయలేదని, ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించారని సంజయ్ తన వాదనలు వినిపించాడు. సోమవారం కోర్టు అతడికి జీవిత ఖైదును విధిస్తూ తీర్పు వెలువరించింది.

మరణశిక్ష విధించాలి..

జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనలో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌కు మరణశిక్ష విధించాలని బెంగాల్ ప్రభుత్వం కోరింది. ఈమేరకు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అయితే, ఇది అత్యంత అరుదైన నేరం కేటగిరీలోకి రాదని తీర్పు వెలువరించిన సమయంలో సియాల్దా అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి అనిర్బన్ పేర్కొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ బరిలో 699 మంది అభ్యర్థులు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. అధికార, విపక్ష పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయాలు వేడెక్కాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను 699 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం వెల్లడించారు. 2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే (672మంది అభ్యర్థులు) ఈసారి పోటీ చేసేవారి సంఖ్య కాస్త అధికంగానే ఉన్నట్లు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల ప్రధాన అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈసారి 981 మంది అభ్యర్థులు 1522 నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ గడువు పూర్తి కావడంతో బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాను తాజాగా ప్రకటించారు.

ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, బీజేపీ అభ్యర్థి పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీలోనే అత్యధికంగా 23 మంది పోటీలో ఉన్నారు. ఆ తర్వాత జనక్‌పురిలో 16 మంది, రోహాస్ నగర్, కర్వాల్నగర్, లక్ష్మీనగర్లలో 15 మంది చొప్పున అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇక పటేల్నగర్, కస్తూర్బా నగర్లలో అత్యల్పంగా కేవలం ఐదుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం 70 నియోజకవర్గాలు ఉండగా.. 38 చోట్ల 10మంది కన్నా తక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. తిలక్నగర్, మంగోల్పురి, గ్రేటర్ కైలాస్ సీట్లలో ఆరుగురు చొప్పున, చాందినీ చౌక్, రాజేంద్రనగర్, మాలవీయనగర్‌లో ఏడుగురు చొప్పున అభ్యర్థులు బరిలో నిలిచారు.

ఈ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ మొత్తంగా అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుండగా.. బీజేపీ 68 చోట్ల తన అభ్యర్థుల్ని బరిలో దించింది. మిగతా రెండు సీట్లను తన మిత్రపక్షాలైన జేడీ(యూ), ఎల్జేపీలకు కేటాయించింది. మరోవైపు, బీఎస్పీ 69 చోట్ల అభ్యర్థుల్ని పోటీలో నిలిపింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న నిర్వహించి.. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్న విషయం తెలిసిందే.

### 439 కేసులు నమోదు

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వ్యవహారంలో 439 కేసులు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. జనవరి 7 నుంచి 20 మధ్య ఈ కేసులు నమోదైనట్లు తెలిపారు. అక్రమ కార్యకలాపాలు, ఆయుధాలు, మద్యం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోనేందుకు వీలుగా బోర్డర్ చెక్పాయింట్ల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే, ఎన్నికల నేపథ్యంలో రూ.కోటి విలువ చేసే 38,075 లీటర్ల మద్యం, రూ. 17కోట్ల విలువైన 104.90కిలోల డ్రగ్స్, 1200 నిషేధిత ఇంజెక్షన్లతో పాటు రూ.3.55 కోట్ల నగదు, 37.39 కిలోల వెండిని సీజ్ చేసినట్లు వివరించారు.



## యుపీలో నలుగురు దుండగుల కాల్చివేత

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని షామ్లీ జిల్లాలో పారిపోతున్న దుండగులను పోలీసులు ఛేజ్ చేసి కాల్చి చంపారు. గ్యాంగ్‌స్టర్ ముస్తఫా కగ్గా ముఠాకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నట్లు మంగళవారం ఉదయం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో మాటువేసి ఆ దుండగులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే పోలీసులను పసిగట్టిన దుండగులు కారులో తప్పించుకునే ప్రయత్నం చేశారు. కానీ ఎస్టీఎఫ్ పోలీసులు వారిని సినీ ఫక్కీలో వెంబడించారు. షామ్లీ జిల్లాలోని ఝింఝానా ఏరియాలో వారి వాహనాన్ని చుట్టుముట్టారు.

దుండగులు పోలీసులపై కాల్పులకు ప్రయత్నించడంతో పోలీసులు వెంటనే అన్ని వైపుల నుంచి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గ్యాంగ్‌స్టర్ ముస్తఫా ముఠాకు చెందిన అర్షద్, మంజీత్, సతీష్‌తోపాటు మరో గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ కాల్పుల్లో ఎస్టీఎఫ్ ఇన్‌స్పెక్టర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయనకు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.



## తుర్కియేలో భారీ అగ్నిప్రమాదం
# 66మంది మృతి

తుర్కియేలోని బోలు ప్రావిన్స్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న ఓ స్కీ రిసార్టు హెూటల్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 66మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 51మందికి గాయాలైనట్లు మంత్రి అలీ వెల్లడించారు. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో హెూటల్లో 234మంది అతిథులు బస చేసినట్టు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని మంటలను అదుపుచేశారు.



## ఇజ్రాయెల్ సైన్యాధిపతి
# హలేవీ రాజీనామా

ఇజ్రాయెల్ సైన్యాధిపతి రాజీనామా

ఇజ్రాయెల్ –హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం బందీలు విడుదలవుతున్నారు. ఈక్రమంలోనే ఇజ్రాయెల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశ సైన్యాధిపతి రాజీనామా ప్రకటించారు. ఈమేరకు స్థానిక మీడియా కథనాలు ప్రచురించింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి చేసిన సంగతి తెలిసిందే. నాడు జరిగిన వైఫల్యానికి బాధ్యత వహిస్తూ (ఐడీఎఫ్) చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హలేవీ రాజీనామా ప్రకటన చేశారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలగనున్నట్టు తెలిపారు.

2023 అక్టోబర్ దాడిలో దాదాపు 1200 మందికి పైగా ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 250మందిని హమాస్ మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీంతో హమాస్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడింది. గాజాపై తీవ్రస్థాయిలో విరుచుపడింది. హమాస్‌కు చెందిన కీలక నాయకులను మట్టుపెట్టింది. గాజాపై చేసిన దాడుల్లో 46,000 మందికి పైగానే పాలస్తానీయులు మృతి చెందారు. ఇటీవల ఇజ్రాయెల్– హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇప్పటికే ఇది అమల్లోకి వచ్చింది. ఇప్పటికే ముగ్గురు బందీలను హమాస్ విడుదల చేసింది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సైన్యాధిపతి రాజీనామా ప్రకటించారు.

# అమెరికా జన్మతః పౌరసత్వం రద్దు

## భారతీయులపై ప్రభావమెంత?.. అమలు సులువేనా?

అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. దాదాపు వందేళ్లుగా అమల్లో ఉన్న విధానానికి ఒక్క ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో ఫుల్‌స్టాప్ పెట్టారు. "అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, ట్రంప్ తీసుకున్న నిర్ణయం ప్రవాస భారతీయులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది? చట్ట సవరణ సాధ్యమేనా?

ఏంటీ జన్మతః పౌరసత్వ హక్కు?

అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టిన వారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతి ఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులేననే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒకవేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది.



### ప్రవాస భారతీయులపై ప్రభావం ఉంటుందా?

అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుల సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. 2024 చివరినాటికి 5.4 మిలియన్ల మంది ఎన్నారైలు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతంమంది అమెరికాలో పుట్టినవారు. మిగతావారంతా వలసదారులు. ఈ నేపథ్యంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాత్కాలిక వీసాపై అమెరికా వెళ్లి.. గ్రీన్ కార్డుకోసం వేచిచూస్తున్న వారికి పుట్టిన పిల్లలెవరికీ ఋమెరికా పౌరసత్వం లభించదు.

### అంత సులువు కాదు

అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసినప్పటికీ, ఈ విధానాన్ని రద్దు చేసేందుకు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశముంది. అమెరికా రాజ్యాంగంలోని నిబంధనలను మార్చడం చాలా సుదీర్ఘ ప్రక్రియ, అంతేకాకుండా సవాళ్లతో కూడుకున్నది. అమెరికా రాజ్యాంగాన్ని సవరించడానికి హౌస్, సెనేట్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. రాష్ట్ర శాసనసభల్లో నాలుగింట మూడొంతులమంది ఆమోదించాలి. కొత్త సెనేట్లో డెమొక్రాట్లకు 47 స్థానాలు ఉండగా.. రిపబ్లికన్లకు 53 స్థానాలున్నాయి. మరోవైపు హౌస్‌లో డెమొక్రాట్లకు 215 స్థానాలు, రిపబ్లికన్లకు 220 స్థానాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రాజ్యాంగ సవరణ అంత సులభం కాకపోవచ్చు.



# డబ్ల్యుహెచ్‌వోకు పూర్తి మద్దతు: చైనా

బీజింగ్: ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయించిన నేపథ్యంలో చైనా కీలక ప్రకటన చేసింది. యూఎస్ఏ వైదొలిగినా డబ్ల్యూహెచ్‌వోకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత అనూహ్య నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగడం కూడా ఉంది. కొవిడ్ వ్యాప్తి సమయంలో ఈ సంస్థ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ నేపథ్యంలో చైనా స్పందించింది. డబ్ల్యూహెచ్‌వోకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించింది. "ప్రపంచ ఆరోగ్య సంస్థను మరింత బలోపేతం చేయాలి తప్ప.. బలహీన పరచకూడదు" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి జియాకున్ పేర్కొన్నారు. డబ్ల్యుహెచ్‌వో కార్యకలాపాలకు చైనా సహకారం ఉంటుందన్నారు. ఆరోగ్యకర ప్రపంచం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.



# టిక్‌టాక్ తెచ్చిన తంటా

సింహాన్ని దూరంనుంచి చూస్తేనే వెన్నులో వణుకు పుడుతుంది. అలాంటి ఓ వ్యక్తి ఏకంగా దాని బోనులోకి ప్రవేశించాడు. టిక్‌టాక్ వీడియో కోసం వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. ఈ ఘటన పాకిస్థాన్‌లో చోటు చేసుకొంది. పంజాబ్ ప్రావిన్సుకు చెందిన ముహమ్మద్ అజీమ్.. లాహెూర్ సమీపంలోని జంతు సంరక్షణ కేంద్రానికి వెళ్లాడు. ఈ క్రమంలోనే బోనులోవున్న సింహంతో టిక్‌టాక్ వీడియో తీసుకోవాలనుకున్నాడు. అందుకోసం అక్కడున్న సంరక్షకుడి అనుమతి తీసుకోకుండానే బోనులోకి ప్రవేశించాడు. వెంటనే సింహం దాడికి దిగింది. బాధితుడు గట్టిగా కేకలు వేయడంతో సిబ్బంది వచ్చి అతడిని రక్షించారు.

సింహం దాడిలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాధితుడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అయితే.. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై పంజాబ్ మంత్రి మరియం ఔరంగజేబు స్పందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధింత యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఫామ్ యజమాని బ్రీడింగ్ లైసెన్సును రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కేంద్రంలోని జంతువుల వీడియోలు, ఫొటోలను టిక్‌టాక్, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంపై ప్రదర్శించడంపై నిషేధం అమలులో ఉంది. అయినప్పటికీ ఆ వ్యక్తి నింబంధనలను ఉల్లంఘించాడు.



## హసీనా అప్పగింతపై ..
# అంతర్జాతీయ మద్దతు కోరతాం: బంగ్లా

ఢాకా: భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం పునరుద్ఘాటించింది. అవసరమైతే అంతర్జాతీయ మద్దతు కోరతామని స్పష్టం చేసింది. ఈమేరకు ఆ దేశ న్యాయ సలహాదారు అసిఫ్ నజ్రుల్ మీడియాకు వెల్లడించారు. రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనల్లో పెద్దఎత్తున హింస చెలరేగిన నేపథ్యంలో గతేడాది ఆగస్టులో హసీనా దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి భారత్‌లో ఆమె తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశకు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ గతంలో అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆమెతోపాటు పలువురు మాజీ కేబినెట్ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపైనా అరెస్టు వారెంట్లు జారీ అయ్యాయి. మరోవైపు దౌత్యమార్గంలోనూ బంగ్లాదేశ్ భారత్‌తో చర్చలు నెరపింది. హసీనాను అప్పగించాలని లేఖ రాసింది. "షేక్ హసీనాను అప్పగించాలని భారత్‌కు లేఖ రాశాం. అంతర్జాతీయ మద్దతును కూడగట్టేందుకు బంగ్లాదేశ్ విదేశాంగశాఖ అవసరమైన చర్యలు చేపడుతుంది. హసీనాను రప్పించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాం" అని నజ్రుల్ పేర్కొన్నారు.

మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్

# మలేషియాపై భారత్ విజయం

## వరుసగా రెండో విజయం సాధించిన టీమిండియా




టీమిండియా యువ ప్లేయర్ వైష్ణవి శర్మ చరిత్ర సృష్టించింది. మహిళల అండర్ 19 ప్రపంచకప్ చరిత్రలోనే హ్యాట్రిక్ సాధించిన తొలి భారత బౌలర్ రికార్డ్ సాధించింది. మలేషియా వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల అండర్ 19 టీ20 ప్రపంచకప్ 2025లో వైష్ణవి శర్మ ఈ ఫీట్ సాధించింది.

ఆతిథ్య మలేషియా జట్టుతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో వైష్ణవి శర్మ(5/5) సంచలన బౌలింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. వైష్ణవి శర్మ ధాటికి ఈ మ్యాచ్‌ను భారత్ 17 బంతుల్లోనే విజయం సాధించింది.

మలేషియా బ్యాటర్లు నుర్ ఎయిన్ బింటి రోస్లన్(3), నుర్ ఇస్మా డానియల్(0), సిటి నజ్వా(0) వైష్ణవి శర్మ వేసిన 13వ ఓవర్‌లో వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. ఈ ఓవర్ రెండు, మూడు బంతులకు బింటి రోస్లన్(3), ఇస్మా డానియల్(0) ఎల్బీగా వెనుదిరిగారు. నాలుగో బంతికి సిటి నజ్వా(0)ను వైష్ణవి శర్మ క్లీన్ బౌల్డ్ చేసింది.

దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మలేషియా 14.3 ఓవర్లలో 31 పరుగులకు కుప్పకూలింది. వైష్ణవి శర్మ(5/5)తో పాటు ఆయుషి శుక్లా(3/8) మూడు వికెట్లతో రాణించగా.. జోషితా(1/5) ఒక వికెట్ దక్కింది. అనంతరం భారత్ 17 బంతుల్లో వికెట్ నష్టపోకుండా 32 పరుగులు చేసి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఓపెనర్, తెలుగు తేజం గొంగడి త్రిష(12 బంతుల్లో 5 ఫోర్లతో 27 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ముగించింది.

మధ్యప్రదేశ్‌కు చెందిన వైష్ణవి శర్మ.. లెఫ్టార్మ్ స్పిన్నర్. ఈ టోర్నీలో ఈ మ్యాచ్‌లోనే ఆమెకు అవకాశం ఇవ్వగా సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకుంది. ప్రస్తుతం వైష్ణవి శర్మ హ్యాట్రిక్ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

ఆస్ట్రేలియా ఓపెన్‌లో..

# అల్కరాజ్‌పై జకోవిచ్ సంచలన విజయం!



ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్‌లో సెర్బియా స్టార్ నోవాక్ జకోవిచ్ జోరు కొనసాగుతోంది. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకునేందుకు జకోవిచ్ మరో అడుగు ముందుకు వేసాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఏడో సీడ్ జకోవిచ్ 4-6, 6-4, 6-3, 6-4 తేడాతో మూడో సీడ్, స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్‌ను చిత్తు చేశాడు. ఈ విజయంతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. 11వ ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచాడు.

మరోవైపు తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ సాధించాలని భావించిన అల్కరాజ్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. 3 గంటల 37 నిమిషాల పాటు సాగిన ఈ క్వార్టర్ ఫైనల్లో తనకు అలవాటైన రీతిలోనే జకోవిచ్.. తొలి సెట్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత అసలు సిసలు ఆటతో అల్కరాజ్‌కు చుక్కలు చూపించాడు. వరుసగా మూడు సెట్లను గెలుచుకొని గేమ్‌ను సొంతం చేసుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో నోవాక్ జకోవిచ్ 5 ఏస్‌లు, 33 విన్నర్లు కొట్టగా.. అల్కరాజ్ అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. ప్రొఫెషనల్ టెన్నిస్‌లో జకోవిచ్, అల్కరాజ్ ఇప్పటి వరకు 8 సార్లు తలపడగా.. ఐదు సార్లు సెర్బియా స్టారే విజయం సాధించాడు. అల్కరాజ్ మాత్రం మూడు సార్లు గెలిచాడు.

సెమీఫైనల్లో జకోవిచ్ జర్మన్ ప్లేయర్, రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడనున్నాడు. శుక్రవారం ఈ సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. గతేడాది జకోవిచ్ ఒక్క గ్రాండ్ స్లామ్ టైటిల్ కూడా గెలవలేదు. ఈ క్రమంలోనే తనకు అచ్చొచ్చిన ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచి 25వ గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను ఖాతాలో వేసుకోవాలనే లక్ష్యంతో ఉన్నాడు.

# రన్నింగ్ దిగ్గజం ఉసేన్ బోల్ట్‌ను తలదన్నేలా ధోనీ స్టంట్

## - 2 సెకన్లలో 13 మీటర్ల పరుగు




టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ ఫిట్‌నెస్‌తో బ్యాటింగ్, కీపింగ్ సమయంలో చిరుతలా పరుగెడుతుంటాడు. అందుకే ధోనీ కీపర్‌గా బ్యాటర్లు క్రీజు బయట కాలు పెట్టాలన్నా, దగ్గర్లో బాల్ ఉన్నప్పుడూ రన్ తీయాలన్నా భయపడేవారు. అంతలా ధోనీ కీపింగ్‌లో రాణించాడు.

అయితే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2016లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరిచే ఒక అద్భుతమైన సంఘటన జరిగింది. టీమ్ ఇండియా, బంగ్లా జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో భారత మాజీ కెప్టెన్ ధోనీ తన అసాధారణ వేగంతో పరుగెత్తి బ్యాటర్‌ను రనౌట్ చేశాడు. దీంతో మ్యాచ్ భారత్ వశమైంది.

అసలేం జరిగిందంటే?

ఆ మ్యాచ్‌లో బంగ్లా విజయానికి ఆఖరి బంతికి రెండు పరుగులు అవసరం. భారత బౌలర్ హార్దిక్ పాండ్య వేసిన బంతి షాట్ మిస్ ధోనీ చేతికి వెళ్లింది. అటువంటి సమయంలో ధోనీ వేగంగా కదిలి బంగ్లా బ్యాటర్ ముస్తాఫిజర్ రెహమాన్‌ను ఔట్ చేశాడు. అందుకోసం తన గ్లవ్‌ను ఒకదాన్ని పక్కన పెట్టాడు. బ్యాటర్‌కు ధీటుగా కదిలి అతను ఔట్ చేశాడు. దీంతో మ్యాచ్ టై కాకుండా టీమ్ ఇండియా విజయం సాధించింది.

2 సెకన్లలో 13 మీటర్ల పరుగు

అప్పుడు ధోనీ 13 మీటర్ల దూరాన్ని దాదాపు 2 సెకన్లలో పూర్తి చేశాడు. జమైకా పరుగుల వీరుడు, ఒలింపిక్ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్‌తో సమానంగా ధోనీ పరుగు తీసినట్లు లెక్కన్నమాట. అంత వేగంగా ధోనీ కీపింగ్ ప్లేస్ నుంచి వికెట్లు వైపు పరుగెత్తాడు. అయితే ధోనీ, ఉసేన్ బోల్ట్ రన్నింగ్ చేసిన సందర్భం వేరైనా వారిద్దరూ పరుగు తీయడంలో ఉద్దండులే అని అభిమానులు అభిప్రాయపడుతుంటారు. కాకపోతే బోల్ట్ సుదూర దూరానికి ఫాస్ట్‌గా రన్నింగ్ చేయడంలో దిట్ట. ధోనీ కేవలం 13 మీటర్ల దూరంలో వేగంగా పరుగెత్తి రనౌట్ చేశాడు. అందుకే ఈ ఇద్దర్ని సరిపోల్చడం సరికాదని కొందరు అభిప్రాయపడ్డారు.

కాగా, టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ భారత క్రికెట్‌కు ఎనలేని సేవలు అందించాడు. అతడి కెప్టెన్సీలోనే భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. అలాగే టీమిండియాను టెస్ట్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి అగ్రస్థానంలో నిలబెట్టింది కూడా ధోనీయే కావడం విశేషం. అంతలా భారత క్రికెట్‌లో ధోనీ చెరగని ముద్ర వేశాడు. ఐపీఎల్‌లోనూ ధోనీ సత్తా చాటాడు. తాను ప్రాతినిధ్యం వహించిన చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిపాడు.

నేడు భారత్-ఇంగ్లాండ్ తొలి టీ20

# తుది జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్




ఇంగ్లండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్ మరోసారి తన మార్క్ చూపెట్టాడు. భారత పర్యటనలోనే పరిమిత ఓవర్ల కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన మెక్‌కల్లమ్.. ఒక రోజు ముందే తుది జట్టును ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. సాధారణంగా టాస్ పడే వరకు తుది జట్లను ప్రకటించరు.

పిచ్ కండిషన్స్.. టాస్ ఫలితాన్ని బట్టి చివరి నిమిషంలో కూడా తుది జట్టును మారుస్తుంటారు. కానీ దూకుడుకు మారు పేరైన బ్రెండన్ మెక్ కల్లమ్ ఒక రోజు ముందే ఇంగ్లండ్ తుది జట్టు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు.

ఐదు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌ల కోసం ఇంగ్లండ్.. భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే.

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా బుధవారం తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ బరిలోకి దిగే ఇంగ్లండ్ తుది జట్టును ఒక రోజు ముందే ప్రకటించారు.

జోస్ బట్లర్ సారథ్యంలో ఇంగ్లండ్ బరిలోకి దిగనుంది. ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్ ఏడాది తర్వాత టీ20 మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. అతను చివరగా 2023 డిసెంబర్‌లో వెస్టిండీస్‌తో టీ20 మ్యాచ్ ఆడాడు. ఆదిల్ రషీద్‌ను స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకున్నారు. యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల వైస్ కెప్టెన్‌గా నియమించారు.

జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, గస్ అట్కిన్సన్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. ఆదిల్ రషీద్‌తో పాటు లియామ్ లివింగ్ స్టోన్ స్పిన్ బౌలింగ్ చేయనున్నాడు. ఒక రోజే ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించడంపై నెటిజన్లు బ్రెండన్ మెక్ కల్లమ్‌ను కొనియాడుతున్నారు.'ఏం గుండెరా అది'అని కామెంట్ చేస్తున్నారు.

2022లో ఇంగ్లండ్ టెస్ట్ టీమ్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన బ్రెండన్ మెక్‌కల్లమ్.. బజ్ బాల్‌తో టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త విప్లవాన్ని తీసుకొచ్చాడు. ఇంగ్లండ్‌కు సానుకూల ఫలితాలు రాకున్నా.. ఈ తరహా అప్రోచ్‌తో టెస్ట్ క్రికెట్‌కు క్రేజ్ పెరిగింది. గతేడాదే అతని కాంట్రాక్ట్ ముగిసింది. అయితే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు. అతని కాంట్రాక్ట్‌ను 2027 వరకు పొడిగించింది. అంతేకాకుండా వైట్‌బాల్ ఫార్మాట్ కోచింగ్ బాధ్యతలను కట్టబెట్టింది. దాంతో మెక్‌కల్లమ్ ఇంగ్లండ్‌కు పూర్తి స్థాయి కోచ్‌గా మారాడు.

గతేడాది సెప్టెంబర్‌లోనే నియామకమైనా.. భారత పర్యటనతోనే పరిమిత ఓవర్ల కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు.

**భారత్‌తో తొలి టీ20కి ఇంగ్లండ్ తుది జట్టు:** బెన్ డకెట్, ఫిల్ సాల్ట్(వికెట్ కీపర్), జోస్ బట్లర్(కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్ స్టోన్, జాకబ్ బెథెల్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.



# ప్రేక్షకుడి ఊహలకు మించి..

## అవతార్-3పై జేమ్స్ కామెరూన్

జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన విజువల్ వండర్ 'అవతార్'. దీని రెండు భాగాలు ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ప్రేక్షకాదరణను పొంది రూ.కోట్లు వసూలు చేశాయి. ఇప్పుడు దీని మూడోభాగం భారీ అంచనాల మధ్య తెరకెక్కనుంది. 'అవతార్- ఫైర్ 'అండ్ యాష్' పేరుతో రానున్న సినిమాపై జేమ్స్ కామెరూన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. గత రెండు చిత్రాలతో పోలిస్తే దీని నిడివి కూడా రెట్టింపు ఉంటుందన్నారు.

"ప్రేక్షకుల అంచనాలకు మించి చిత్రం ఉంటుంది. తెరపై ఈ విజువల్ వండర్‌ను చూసిన తర్వాత ప్రతిఒక్కరూ ఆశ్చర్యపోతారు. గతంలోని రెండు చిత్రాల్లో చూపిన వాటిని ఎక్కడా పునరావృతం కాకుండా చూసుకుంటున్నాం. వాటికి బదులుగా కొన్ని ధైర్యమైన ఎంపికలతో మీ ముందుకు వస్తాను. ఇలా ధైర్యం చేసి కొన్నింటిని సృష్టించకపోతే ప్రతిఒక్కరి సమయాన్ని, డబ్బును వృథా చేసినవాడిని అవుతాను. రెండు భాగాల్లోలేని అద్భుతాలను అవతార్ మూడో పార్టులో చూస్తారు. మీ అంచనాలకు మించిన లైవ్-యాక్షన్ను ఇందులో చూస్తారు. మరో కొత్త ప్రపంచం భిన్నమైన కథనం, విభిన్నమైన పాత్రలు ఇందులో కనిపిస్తాయి. ఈసారి పాత్రలపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం" అని చెప్పారు.

ప్రపంచ చిత్ర పరిశ్రమలో 'అవతార్' ఓ సంచలనం. హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన ఓ అద్భుత ప్రపంచమిది. పండోర అనే కల్పిత గ్రహాన్ని సృష్టించి ప్రకృతి అందాలను కళ్లు చెదిరే విజువల్ ఎఫెక్ట్స్‌తో అందరినీ కట్టిపడేశారు దర్శకుడు. ఆ తర్వాత 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' తో మంచి ట్రీట్ ఇచ్చారు. ఆ ఫ్రాంచైజీలో రానున్న మూడో భాగాన్ని పంచ భూతాల్లో ఒకటైన అగ్నికి సంబంధించిన కాన్సెప్ట్ రూపొందించనున్నారు. 2025 డిసెంబరు 19న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. అవతార్ ఫ్రాంచైజీలో రానున్న 'అవతార్ 4' 2029లో, చివరిగా రానున్న 'అవతార్ 5' డిసెంబరు 2031లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# వర్మతో విభేదాల్లేవు..

'అంతం', 'గాయం', 'రంగీలా', 'సత్య'.. ఇలా రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రాల్లో హీరోయిన్‌గా నటించి మంచి గుర్తింపు పొందిన నటి ఊర్మిళా మాతోండ్కర్. హిట్ కాంబినేషన్‌గా నిలిచిన వీరిద్దరూ ఆ తర్వాత మళ్లీ కలిసి పని చేయకపోవడంపై బాలీవుడ్‌లో పలు ఊహాగానాలు వచ్చాయి. 'సత్య' రీ రిలీజ్ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో 'మీ మధ్య విభేదాలా? అనే ప్రశ్న ఎదురవగా ఆమె స్పందించారు. డైరెక్టర్‌తో అభిప్రాయభేదాల్లేవని స్పష్టం చేశారు.



"మేం మళ్లీ కలిసి పని చేయకపోవడానికి ప్రత్యేక కారణమంటూ ఏం లేదు. ఆయన తెరకెక్కించిన 'కంపెనీ' (2002), 'రామ్ గోపాల్ వర్మ కీ ఆగ్' (2007) చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నటించా. గొప్ప దర్శకుల్లో ఆర్జీవీ ఒకరు. ఆయన సినిమా ఇన్స్టిట్యూషన్. ఆయన దర్శకత్వంలో నటించినందుకు గర్వపడుతున్నా. అవకాశం వస్తే రామ్ గోపాల్ వర్మ, మనోజ్ బాజ్‌పాయ్‌తో కలిసి మళ్లీ సినిమా చేసేందుకు ఆసక్తిగా ఉన్నా" అని తెలిపారు.

రికార్డుల 'సత్య'

జేడీ చక్రవర్తి, మనోజ్ బాజ్‌పాయ్, ఊర్మిళ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమే 'సత్య'. 1998లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సినిమా ఈనెల 17న పలు థియేటర్లలో రీ రిలీజైంది. ఇండియన్ పనోరమ విభాగంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో సినిమా ప్రదర్శితమైంది. ఉత్తమ సహాయ నటుడిగా మనోజ్ జాతీయ అవార్డు అందుకున్నారు. హీరోయిన్‌గా ముందు మహిమా చౌదరిని తీసుకోవాలనుకున్నారుగానీ ఫైనల్‌గా ఊర్మిళను ఎంపిక చేశారు. ఊర్మిళ చివరిగా 2018లో వచ్చిన 'బ్లాక్ మెయిల్' సినిమాలో ప్రత్యేక పాటలో నటించారు.

## ప్రియాంకచోప్రా

# కొత్త ప్రయాణం

ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నట్టు తెలిపారు. భగవంతుడి దయ అనంతమని పేర్కొన్నారు. అష్టాక్షరి మంత్రం ఓం నమో నారాయణాయ అని క్యాప్షన్లో పెట్టారు. రామ్‌చరణ్ సతీమణి, అపోలో సంస్థల ఉపాధ్యక్షురాలు ఉపాసనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లవ్ ఎమోజీలు జోడించారు. ఉపాసన స్పందిస్తూ.. 'మీ కొత్త సినిమా మంచి విజయం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా. శ్రీ వేంకటేశ్వరస్వామి అనుగ్రహం మీకు ఉంటుంది' అని రిప్లై ఇచ్చారు. బాలీవుడ్‌లో స్టార్‌గా రాణించి.. ఆ తర్వాత హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ ప్రియాంక బిజీ అయ్యారు. అమెరికాకు చెందిన నిక్ జొనాసన్‌ను పెళ్లి చేసుకున్నారు. లాస్ ఏంజెలెస్ నుంచి ఆమె కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చారు. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కించనున్న చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా ఎంపికయ్యారంటూ ఇటీవల వార్తలొచ్చాయి. ఆ ప్రాజెక్టు కోసమే ఆమె హైదరాబాద్ వచ్చారంటూ నెట్టింట చర్చ జరిగింది. ఆ సినిమాని ఉద్దేశించే కొత్త ప్రయాణమని చెప్పినట్టు పలువురు సినీ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. రామ్ చరణ్, ప్రియాంక కలిసి గతంలో 'జంజీర్ (తెలుగులో తుఫాన్) సినిమాలో నటించిన సంగతి తెలిసిందే.




# 'టాక్సిక్'కు సర్కారు షాక్

'కేజీయఫ్' చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న కన్నడ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'టాక్సిక్'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీ చిక్కుల్లో పడింది. పర్యావరణానికి హాని కలిగించేలా చెట్లను కొట్టేసి షూటింగ్ చేస్తున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అధికారులు చిత్ర బృందానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి ఖాండ్రే ఈ విషయాన్ని ధ్రువీకరించారు. గతేడాది అక్టోబర్ నుంచి బెంగళూరు సమీపంలోని పీన్య ప్రాంతంలో 'టాక్సిక్' షూటింగ్ జరుగుతోంది. చిత్రీకరణ కోసం అక్కడున్న వందల చెట్లను నరికేసి, భారీ సెట్స్ వేసినట్టు అటవీశాఖకు ఫిర్యాదులు వచ్చాయి. ఈక్రమంలో మంత్రి ఈశ్వర్ ఖండ్రే షూటింగ్ జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఆ భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు చిత్ర నిర్మాతలకు నోటీసులు పంపారు.



'టాక్సిక్' షూటింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులు హిందుస్థాన్ మెషీన్ టూల్స్ (హెచ్ఎంటీ) సంస్థకు కట్టబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతోంది. హెచ్ఎంటీకి కేటాయించిన తర్వాత దాన్ని అటవీ ప్రాంతంగా గుర్తించాల్సిన అవసరం లేదనేది వాదన. అయితే, మంత్రిమండలి ఆమోదం లేకుండా డీ-నోటిఫికేషన్ చేయడాన్ని సవాల్ చేస్తూ ప్రభుత్వం కోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే హెచ్ఎంటీ నుంచి కెనరా బ్యాంకు సదరు ప్రాంతాన్ని కొనుగోలు చేసి 'టాక్సిక్' చిత్ర బృందానికి లీజుకు ఇచ్చింది. దీనిపైనా ప్రస్తుతం స్క్రూటినీ చేస్తున్నారు. ఆ స్థలం చుట్టూ వివాదాలు చుట్టుముట్టడంతో షూటింగ్ ఆపాలంటూ అధికారులు నోటీసులు ఇచ్చారు. షూటింగ్ వాయిదా పడితే, సినిమా విడుదల మరింత ఆలస్యం కానుంది.

# కథ చెప్పడానికి సంకోచించా..

*శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కుబేర. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీకి సంబంధించి శేఖర్ కమ్ముల ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కథ ధనుష్‌కు చెప్పడానికి కాస్త సంకోచించినట్లు ఆయన తెలిపారు. "కుబేర కథ సిద్ధమైంది. బిచ్చగాడి పాత్ర గురించి ధనుష్‌కు ఎలా చెప్పాలా? అని కాస్త సంకోచించా! ఎందుకంటే అసలు నేను ఆయనకు తెలుసో లేదోనన్న అనుమానం కూడా నన్ను వెంటాడింది. నేను ఆయనకు ఫోన్ చేయగానే, ధనుష్ నన్ను ఆశ్చర్యపరిచారు. నేను తీసిన వాటిలో ఆయన ఫేవరెట్ మూవీలు, అందులోని సన్నివేశాల గురించి మాట్లాడటం మొదలు పెట్టారు.*



*ధనుష్‌లాంటి నటుడితో పనిచేయడం సంతోషంగా ఉంది" అని శేఖర్ కమ్ముల చెప్పుకొచ్చారు.*

*ఇక వరుస చిత్రాలతో బిజీగావున్న రష్మిక కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. ఆమె గురించి మాట్లాడుతూ.. "రష్మిక చాలా కష్టపడతారు. కథ చెప్పడానికి వెళ్లినప్పుడు ముంబయిలో ఆమె 'యానిమల్ మూవీ డబ్బింగ్ చెబుతున్నారు. అదే సమయంలో 'పుష్ప2' షూటింగ్ కూడా జరుగుతోంది. ముంబయి నుంచి హైదరాబాద్‌కు విరామం లేకుండా ప్రయాణిస్తూనే ఉన్నారు. కుబేర సెట్‌కు వచ్చినప్పుడు ఒక్కరోజు కూడా ఆమెలో నీరసం, నిస్సత్తువ కనిపించలేదు. నిజంగా ఆమె ఒక మెరుపు అన్నారు.*